



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం తాళ్లపూడి మండలం మలకపల్లిలో పర్యటించనున్నారు. ఈ మేరకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. గ్రామంలో మొదట చర్మకార కార్మికుడికి సామాజిక పింఛను పంపిణీ చేస్తారు. అనంతరం ప్రజావేదికలో పాల్గొని పీ4 కార్యక్రమంలో పాల్గొంటారు.



మలకపల్లిలో సభాప్రాంగణం, కొవ్వూరులో అధికారులతో చర్చిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

ముఖ్యమంత్రి పర్యటన ఇలా..

రాజమహేంద్రవరం/ తాళ్లపూడి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం ఉదయం 10:30 గంటలకు ఉండవల్లిలోని తన నివాసం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరతారు. కొవ్వూరు మండలం కాపవరంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు 11 గంటలకు చేరుకుంటారు. ఐదు నిమిషాలపాటు ఆయనకు ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలుకుతారు. అక్కడ నుంచి కారులో బయలుదేరి రోడ్డు మార్గాన 11.15 గంటలకు తాళ్లపూడి మండలం మలకపల్లి చేరుకుంటారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేస్తారు. అనంతరం 11.40 నుంచి 1.10 వరకూ మలకపల్లిలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక సమావేశంలో పాల్గొంటారు. అనంతరం కాపవరంలో ఏఎంసీకి చేరుకుని మధ్యాహ్నం 1.20 గంట నుంచి 2 గంటల వరకూ అక్కడ ఏర్పాటుచేసిన కార్‌వాన్‌లో విశ్రాంతి తీసుకుంటారు. తర్వాత 2 గంటల నుంచి సాయంత్రం 3:30 గంటల వరకూ పార్టీ కార్యకర్తల మీటింగ్‌లో పాల్గొంటారు. అక్కడ నుంచి 3.30 గంటలకు హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. కాపవరం నుంచి హెలికాప్టర్‌లో 3:40 గంటలకు బయలుదేరి 4:10 గంటలకు ఉండవల్లిలోని ఆయన నివాసానికి చేరుకుంటారు.



సీఎం చంద్రబాబు భద్రత ఏర్పాట్లపై సూచనలు చేస్తున్న ఎస్పీ



కాపవరంలో హెలిప్యాడ్ ఏర్పాటు

కట్టుదిట్టమైన ఏర్పాట్లు : మంత్రి దుర్గేష్

కొవ్వూరు, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టినట్టు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో ఏర్పాట్లను సోమవారం మంత్రి కందుల దుర్గేష్, కొవ్వూరు ఆర్డీవో రాణిసుస్మిత పరిశీలించారు. సభా ప్రాంగణాన్ని పర్యవేక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కూటమి నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ పి.ప్రశాంతి, జేసీ ఎస్.చిన్నరాముడు, ఆర్.కృష్ణనాయక్, అదనపు ఎస్పీ ఎం. మురళీకృష్ణ, సుబ్బరాజు, డీఎస్పీ జి. దేవకుమార్ పాల్గొన్నారు.

650 మందితో బందోబస్తు : ఎస్పీ

రాజమహేంద్రవరం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా మలకపల్లిలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశామని ఎస్పీ నరసింహ కిశోర్ తెలిపారు. మొత్తంగా 650 మంది సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు. పోలీసుల సూచనల మేరకు ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశాన్ని ఏర్పాటు చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. భద్రతాపరంగా ఎలాంటి అలసత్వం వహించినా కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు మురళీకృష్ణ, సుబ్బరాజు, అర్జున్, చెంచిరెడ్డి పాల్గొన్నారు.

భూ..బాట



ఎల్‌పీఎం చిక్కు..తొలగేనా ముప్పు

- గత వైసీపీలో రీసర్వేలో తప్పులు
- జాయింట్ ఎల్‌పీఎంలతో చిక్కులు
- 23 వేల జాయింట్ ఎల్‌పీఎంలు
- 56 వేల మంది రైతుల ఇక్కట్లు
- పథకాలు అందక విలవిల
- కూటమి ప్రభుత్వం చొరవ
- కదిలిన అధికార యంత్రాంగం
- నేటి నుంచి క్షేత్రస్థాయిలో సర్వే
- సింగిల్ ఎల్‌పీఎంలపై కసరత్తు
- ఉమ్మడి జిల్లాలో రైతులకు నోటీసులు

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

గత వైసీపీ సర్కారు భూముల రీసర్వే నిర్వాకంతో నానా యాతనలు పడుతున్న అన్నదాతలకు కూటమి ప్రభుత్వం ఊరటనిచ్చింది. అడ్డగోలు సర్వేతో సింగిల్ ఎల్ పీఎంలకు బదులు జాయింట్ ఎల్‌పీఎంల చిక్కులతో నరకయాతనకు గురవుతున్న వారికి న్యాయం చేసేందుకు నడుం బిగించింది. జాయింట్ ఎల్‌పీఎంల స్థానంలో సింగిల్ ఎల్‌పీఎంలు కేటాయించేందుకు నిర్ణయించింది. జగన్ సర్కారు అస్తవ్యస్త విధానం ఫలితంగా పథకాలకు దూరమైన వేలాది రైతులకు త్వరలో మోక్షం కలిగే అవ కాశం ఏర్పడింది. ఉమ్మడి జిల్లాలో 23 వేల జాయింట్ ఎల్‌పీఎంల పరిధిలో 68 వేల ఎకరాలు ఉన్నాయి. దీంతో 56 వేలమంది రైతులు ఏ పథకం అందడంలేదు. క్షేత్రస్థాయిలో జాయింట్ ఎల్‌పీఎంలను సింగిల్ ఎల్‌పీఎంలుగా మార్చేందుకు చిక్కులెదురవుతుండడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. మంగళవారం నుంచి సర్వే చేపట్టాల్సి ఉండడంతో అందుబాటులో ఉన్న రైతులపై దృష్టిసారించాలని నిర్ణయించారు.

రీసర్వే తప్పులపై 42 వేల దరఖాస్తులు

ప్రభుత్వం మారాక నిర్వహించిన గ్రామ సభల్లో 42 వేల మంది వరకు రీసర్వే తప్పులు పరిష్కరించాలని ప్రభుత్వానికి దరఖాస్తులు చేసుకున్నారు. వీటిలో జాయింట్ ఎల్‌పీఎంలు జారీ అయినవి 23,327గా ఇటీవల ప్రభుత్వం గుర్తించింది. ఈ జాయింట్ ఎల్‌పీఎంల వల్ల 56 వేల మంది రైతులు నష్టపోతున్నట్టు తేల్చింది. తూర్పుగోదావరి జిల్లాలో 9,830 జాయింట్ ఎల్‌పీఎంలు కేటాయించి పారేశారు. దీంతో 30,999 ఎకరాలకు సంబంధించి 22 వేల మంది రైతులు ఇరుక్కుపోయారు. కోనసీమ జిల్లా పరిధిలో 9,262 జాయింట్ ఎల్‌పీఎంలు కేటాయించగా వీటి పరిధిలో 28 వేల ఎకరాలకు సంబంధించి 26 వేల మంది రైతులు, కాకినాడ జిల్లా పరిధిలో 4,235 జాయింట్ ఎల్‌పీఎంల పరిధిలో 8 వేల మంది రైతులు ఇరుక్కుపోయారు.

నాడు అస్తవ్యస్తంగా..

ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ,వాణిజ్య భూములకు సంబంధించి ఎన్నో ఏళ్లుగా రెవెన్యూ శాఖ పాత సర్వే రికార్డుల ప్రకారమే లావాదేవీలు కొనసాగేవి. గత వైసీపీ సర్కారు ఈ మొత్తం విధానాన్ని అస్తవ్యస్తం చేసింది. ఉమ్మడి జిల్లాలో 690 గ్రామాల్లో సుమారుగా ఏడు లక్షల ఎకరాలకు పైగా భూములను రీసర్వే చేసింది. అప్పటి సీఎం జగన్ బొమ్మను సర్వేరాళ్లపై ఉంచడం కోసం ఆగమేఘాలపై రీసర్వేను మమ అనిపించేశారు. రైతులు, యజమానులు లేకుండా రీసర్వే పేరుతో ఏకంగా భూముల హద్దులు మార్చేశారు. ఒకరి భూమిని మరొకరి ఖాతాలో చేర్చేశారు. ఎకరం భూమి ఉంటే అందులో 30 సెంట్లు పక్క రైతు ఖాతాలో జమ చేసేశారు. ఇలా ఒకటేంటి వేలాది తప్పులు చేసి రీసర్వే పేరుతో భూముల హద్దులు, హక్కులను మార్చి పారేశారు.

రైతుల నరకయాతన..

రీసర్వే ప్రక్రియలో భాగంగా ఆయా భూ యజమానులకు ఎంత భూమి ఉందని గుర్తించారో ఆయా రైతులకు ఒక్కొక్కరికి ఒక్కో ఎల్‌పీఎం (ల్యాండ్ పార్సిల్ మ్యాప్) కేటాయించాలి. ఇక్కడే అతిపెద్ద తప్పిదం జరిగింది. ఇద్దరి నుంచి నలుగురు రైతులను కలిపేసి జాయింట్ ఎల్‌పీఎం ఇచ్చేశారు. దీనివల్ల ఒక సర్వే నెంబరులో ఉన్న భూమి ముగ్గురు రైతులది అయితే ముగ్గురికి ఒకే ఎల్‌పీఎం నెంబరు కేటాయించేశారు. దీని వల్ల వేలాది మంది రైతులు నరకయాతన పడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, బ్యాంకు రుణాలు ఇలా దేనికి దరఖాస్తు చేసినా అసలు భూమే లేదని కొందరికి, పరిమితికి మించి భూవిస్తీర్ణం ఉందనే కారణంతో మరికొందరికి అర్హుల జాబితాకు ఎక్కలేదు. తీరా అధికారుల వద్దకు తమ భూమి వివరాలతో వెళితే రెవెన్యూ వెబ్‌సైట్‌లో సదరు యజమాని భూసర్వే నెంబరుపై ఇంకో ముగ్గురు రైతులు ఉండడంతో భూహక్కు వివాదం సాకు చూపిం చారు. ఇలా అనేక మంది రైతులు ఈ విషయంలో రెండేళ్లగా నర కయాతన పడుతున్నారు. కూటమి ప్రభుత్వం సమస్య పరిష్కారంపై దృష్టి సారించింది. రైతులకు మేలు చేసేలా ఆలోచన చేస్తుంది. సింగిల్ ఎల్‌పీఎం నెంబరు కేటాయించేలా సర్కారు ఆదేశాలు జారీ చేసింది.

5 వేల మంది దరఖాస్తులు..

జాయింట్ ఎల్‌పీఎంల వల్ల వేలాది మంది రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో వీరి వివరాలు పరిశీలించి సింగిల్ ఎల్‌పీఎంలు కేటాయించాలని కొంత కాలం కిందట సీఎం చంద్రబాబు ఆదేశించారు. తద్వారా వీరి ఇక్కట్లు పరిష్కరించడం ద్వారా వివిధ పథకాలకు అర్హులుగా మారుతారని తేల్చారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో సర్వేశాఖ అధికారులు ఫ్లెక్సీలు, దండోరాల ద్వారా ప్రచారం చేయించారు. ఈ మేరకు రూ.500 చెల్లించాల్సి ఉండగా ఇది రైతులకు భారమని గుర్తించిన ప్రభుత్వం రూ.50 మాత్రమే వసూలు చేయాలని ఆదేశించింది. ఈ గడువు సోమవారంతో ముగిసింది. ఇప్పటివరకు 5 వేల మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు.

నేటి నుంచి రంగంలోకి..అయినా..

మంగళవారం నుంచి మండలస్థాయిలో సర్వే, రెవెన్యూ అధికారులు జాయింట్ ఎల్‌పీఎంల పరిశీలన చేపట్టనున్నారు. వీటిని విడదీసి ఎవరి భూమి వారికి కేటాయిస్తూ సింగిల్ ఎల్‌పీఎంలు కేటాయించనున్నారు. ఇలా చేయాలంటే జాయింట్ ఎల్‌పీఎంలో ఎంతమంది భూయజమానులు ఉన్నారో వారందరి ఆమోదంతో ఈ ప్రక్రియ చేపట్టాలి. ఈమేరకు చాలామందికి అధికారులు నోటీసులు పంపినా అసలు స్పందన ఉండడం లేదు. కొందరు యజమానులు ఎక్కడున్నారో తెలియడం లేదు. కొందరైతే నోటీసులకు స్పందించి ప్రస్తుతానికి తమకు సింగిల్ ఎల్‌పీఎం వద్దని కబురు పంపుతున్నారు. దీంతో ఏం చేయాలో అధికారులకు తోచడం లేదు.యజమానులు లేకుండా ఈప్రక్రియ చేపట్టకూడదు. దీంతో సింగిల్ ఎల్‌పీఎం అవసరమైన రైతులకు ఎలా దీన్ని అందుబాటులో తీసుకురావాలనేదానిపై తర్జనభర్జనలు పడుతున్నారు. సింగిల్ ఎల్‌పీఎం నెంబరు కోసం పోరాడుతున్న రైతులకు మిగిలిన వారి నుంచి సహకారం లేకపోవడంతో న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. అధికారులు ముందుకొస్తున్న కేసులపైనే దృష్టి పెడుతున్నారు.

పీ4కు శ్రీకారం

- తూర్పులో 66,474 మంది నిరుపేదలు గుర్తింపు
- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా మలకపల్లిలో ఇద్దరికి దత్తత

రాజమహేంద్రవరం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): నిరుపేద కుటుంబాలకు సాయం చేయాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు పీ4 సర్వే చేయించిన సంగతి తెలిసిందే. దత్తత తీసుకునేవారిని మార్గదర్శకులుగా పరగణిస్తూ.. ఉన్నతస్థితిలో ఉన్నవారిని ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే కొంత మంది ముందుకు వచ్చినట్టు సమాచారం. తూర్పుగోదావరి జిల్లాలో పీ4 సర్వే కింద 66,474 మంది నిరుపేదలు ఉన్నట్టు గుర్తించారు. ఆయా కుటుంబాలకు దాతల సాయంతో తోడ్పాటు అందిస్తారు. కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లిలో మంగళవారం సీఎం చంద్రబాబునాయుడు పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. దీనిలో భాగంగా రెండు కుటుంబాలను ఇద్దరికి దత్తత ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా కొందరితో ముఖాముఖీ మాట్లాడతారు. ఈ జిల్లాలో మండలాల వారీ పీ4 కుటుంబాల వివరాలిలా ఉన్నాయి. అనపర్తిలో 1429, బిక్క వోలులో 2639, చాగల్లులో 2009, దేవరపల్లిలో 3919, గోకవ రంలో 2966, గోపాలపురంలో 3445, కడియంలో 3367, కోరుకొండలో 2594, కొవ్వూరు రూరల్‌లో 2860, కొవ్వూరు అర్బన్‌లో 800, నల్లజర్లలో 3998, నిడదవోలు రూరల్ 2175, నిడదవోలు అర్బన్ 9280, రాజమహేంద్రవరం రూరల్ 5579, రాజానగరం 6041, రంగంపేట 3205, సీతానగరం 3064, తాళ్లపూడి 1417, ఉండ్రాజవరం 2346 కుటుంబాలు ఉన్నాయి.



కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా చేస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు, రైతులు

అమ్మిన ధాన్యానికి సొమ్ములు చెల్లించాలి

ఏపీ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ ఎదుట రైతుల ధర్నా

కలెక్టరేట్ (కాకినాడ), జూన్30(ఆంధ్రజ్యోతి): రబీలో పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల్లో విక్రయించినప్పటికీ ప్రభుత్వం సొమ్ములు చెల్లించలేదు... బకాయిలు చెల్లించకుండా ఇలా ఎంతకాలం కాలయాపన చేస్తారంటూ రైతు నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. కాకినాడ కలెక్టరేట్ ఎదుట సోమవారం ఏపీ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు మాట్లాడుతూ రబీలో విక్రయించిన ధాన్యానికి సంబంధించి జిల్లాలో రూ.110 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు. సకాలంలో ధాన్యం సొమ్ములు చెల్లించకపోవడంతో ఖరీఫ్‌లో రైతులు పెట్టుబడులు పెట్టలేకపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. 'అన్నదాత సుఖీభవ' సొమ్ములను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి రబీలో ధాన్యం విక్రయించిన రైతుల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు.

పేదరికం లేని సమాజ స్థాపనకు పీ4 కార్యక్రమం

ప్రభుత్వ ఉద్యోగులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలి

లక్షా 2 వేల బంగారు కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాలి : కలెక్టర్

కలెక్టరేట్ (కాకినాడ), జూన్ 30 (ఆంధ్రజ్యోతి): పేదరికం లేని సమాజ స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం సదాశయంతో చేపట్టిన పీ4 కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ ఉద్యోగులు మార్గదర్శకులుగా బంగారు కుటుంబాలను దత్తత స్వీకరించి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ కోరారు. సోమవారం ఆయన కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డివిజన్, మండల అధికారులతో పీ4 కార్యక్రమం, గృహ నిర్మాణ ప్రగతి, జీఎస్టీ ఆదాయ సేకరణ అంశాలపై సమీక్షించారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలతోపాటు ప్రజలను భాగస్వాములను చేసి ప్రతి ఇంటి అభివృద్ధి, ప్రతి జీవితానికి ప్రగతి కల్పించాలని, పేదల జీవితాల్లో నవవికాసం తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీ4 కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రభుత్వ ఆశయాన్ని, లక్ష్యాన్ని సాకారం చేయడంలో ప్రభుత్వ ఉద్యోగులు ముందుకు వచ్చి మిగిలిన వారికి ఆదర్శం కావాలన్నారు. గ్రామ స్థాయి ఉద్యోగి ఒక కుటుంబాన్ని, మండల స్థాయి ఉద్యోగి రెండు కుటుంబాలను, డివిజన్, జిల్లా స్థాయిల్లో సెకండ్ ఇన్ ర్యాంకు ఉద్యోగులు మూడు కుటుంబాలను దత్తత స్వీకరించాలన్నారు. జిల్లా స్థాయి ఉద్యోగులు ఐదు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్నారు. బంగారు కుటుంబాల జీవన స్థాయిని పెంచేందుకు సుమారు 15 ప్రామాణిక అంశాలతో జాబితా రూపొందిస్తున్నామన్నారు. ఉద్యోగ మార్గదర్శులు, బంగారు కుటుంబాల మ్యాపింగ్‌ను రానున్న వారంలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలో గుర్తించిన లక్షా రెండు వేల బంగారు కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడం ద్వారా పీ4ను ముందు వరుసలో నిలపాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో రానున్న వారం రోజుల్లో గృహ నిర్మాణ కార్యక్రమాలు ముమ్మరం చేయాలన్నారు. ఇసుక, సిమెంట్, ఐరన్ వంటి నిర్మాణ సామగ్రి కొరత లేకుండా చూడాలన్నారు. వారానికి 270 గృహాలను పూర్తిచేయాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల పనులు చేస్తున్న బిజినెస్ ఎంటీటీలు గూడ్స్ సర్వీసెస్ జీఎస్టీ సక్రమంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో రూ.15 వేలు దాటి వేతనం తీసుకుంటున్న ఉద్యోగులను వృత్తిపన్ను చెల్లింపుదారులుగా నమోదు చేయాలన్నారు. సమావేశంలో జేసీ రాహుల్‌మీనా, మున్సిపల్ కమిషనర్ భావన, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ సుమతి, డీఆర్వో వెంకట్రావు, ట్రైనీ కలెక్టర్ మనీషా, జడ్పీ సీఈవో లక్ష్మణరావు, హౌసింగ్ పీడీ సత్యనారాయణ, సీపీవో త్రినాథ్ పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్‌లో మహిళతో మాట్లాడుతున్న కలెక్టర్ షాన్‌మోహన్

కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో 556 వినతులు

ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని పరిష్కరించాలి : కలెక్టర్ షాన్‌మోహన్

కలెక్టరేట్ (కాకినాడ), జూన్30(ఆంధ్రజ్యోతి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీకీ నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వివేకానంద హాలులో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి 556 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో సంతృప్తి స్థాయిని పెంచేలా పీజీఆర్ఎస్‌లో అందిన ప్రతి అర్జీనీ పరిశీలించి పరిష్కరించాలన్నారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసిన తర్వాత వాటిని మళ్లీ రాష్ట్రస్థాయిలో ఆడిట్ చేస్తారన్నారు. అందులో గుర్తించిన లోపాలపై సంబంధిత జిల్లా అధికారులకు మెమోలు జారీ చేస్తామన్నారు. ఎక్కువ ఫిర్యాదులు రీఓపెన్ అయ్యే శాఖల అధికారులు దరఖాస్తుల పట్ల ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు హాజరుకాలేని వారు తమ అర్జీలను మీకోసం వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. కాగా బియ్యం కార్డుల మంజూరు, కార్డులో పేర్లు మార్పులు-చేర్పులు, పింఛన్లు, ఇళ్లస్థలాలు, భూమి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు, రీసర్వే, ఆక్రమణల తొలగింపు, డ్రైన్లు, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం అంశాలకు సంబంధించిన అర్జీలు వచ్చాయి. జేసీ రాహుల్ మీనా, డీఆర్వో వెంకట్రావు, ట్రైనీ కలెక్టర్ మనీషా, హౌసింగ్ పీడీ సత్యనారాయణ, జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మణరావు, జీజీహెచ్ పరిపాలనాధికారి శ్రీధర్, సీపీవో త్రినాథ్ పాల్గొన్నారు.



అంగరంగ వైభవంగా : కాకినాడలో పూరీ జగన్నాథుడి రథ యాత్ర

7

రేపు కౌన్సెలింగ్

కాకినాడ రూరల్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలోని కేజీబీవీల్లో పని చేస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పీటీఐలు, సీఆర్ఎంటీలు, మండల స్థాయి అక్కౌంటెంట్లు, ఎంఐఎస్ సమన్వయకర్తలు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది నుంచి బదిలీలకు దరఖాస్తులు స్వీకరించారు. సమగ్ర శిక్షా కాకినాడ జిల్లా వెబ్‌సైట్‌లో పొందుపరచిన సీనియార్టీ జాబితాలోని అభ్యర్థులకు బుధవారం ఉదయం 10 గంటల నుంచి సమగ్ర శిక్షా కార్యాలయ సమావేశ మందిరంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తామని ఏపీసీ పి.వేణుగోపాలరావు తెలిపారు.

ముగ్గురు తహసీల్దార్లకు పూర్తి అదనపు బాధ్యతలు

కలెక్టరేట్ (కాకినాడ), జూన్ 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని గొల్లప్రోలు, తొండంగి, కరప తహశీల్దార్లు సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. వారి స్థానాల్లో మరో ముగ్గురికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ సోమవారం ఆదేశాలు జారీచేశారు. గొల్లప్రోలు తహశీల్దారు బాధ్యతలను పిఠాపురం తహశీల్దారు పీవీవీ గోపాలకృష్ణకు, తొండంగి తహశీల్దారు బాధ్యతలను తుని తహశీల్దారు జీవీఎస్ ప్రసాద్, కరప తహశీల్దారు బాధ్యతలను కరప డిప్యూటీ తహశీల్దారు టి. దుర్గాప్రసాద్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

పోలీస్ గ్రీవెన్స్‌కు 73 అర్జీలు

కాకినాడ క్రైం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత సమస్యలతో బాధపడుతూ స్థానికంగా పరిష్కారం కాక జిల్లావ్యాప్తంగా 73 మంది అర్జీదారులు సోమవారం జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్‌ను ఆశ్రయించారు. అర్జీదారుల సమక్షంలోనే ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అర్జీదారుల ఫిర్యాదులు సమ్మతమైనవైతే వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి వేగవంతంగా దర్యాప్తు పూర్తిచేసి సాధ్యమైనంత త్వరితగతిన సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ బిందుమాధవ్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ఫిర్యాదుదారులు సంబంధిత పోలీస్‌స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాల్లోను, సబ్ డివిజన్ కార్యాలయాల్లోను ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఆ ఫిర్యాదులను ఎస్పీ గ్రీవెన్స్‌గానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేస్తామని ఎస్పీ చెప్పారు.

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★



లుంగీ కట్టు.. మాస్ లుక్!

కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా జంటగా జైన్స్ నాని తెరకెక్కిస్తోన్న చిత్రం 'కె-ర్యాంప్'. హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బేనర్లపై రాజేశ్ దండా, శివ బొమ్మకు నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. కిరణ్ అబ్బవరం లుంగీ కట్టులో మాస్, క్లాస్ కలసిన మేకోవర్‌లో ఆకట్టుకుంటున్నారు. బ్యాక్‌గ్రౌండ్‌లో మందు బాటిల్స్‌తో డిజైన్ చేసిన లవ్ సింబల్ కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ఈ దీపావళికి విడుదల చేసేందుకు చిత్రబృందం సిద్ధమవుతోంది.

ఓటీటీలోకి 'తల్లి మనసు'



కమల్ కామరాజు, సాత్విక్, రచిత మహాలక్ష్మీ ప్రధాన పాత్రల్లో ముత్యాల సుబ్బయ్య తెరకెక్కించిన చిత్రం 'తల్లి మనసు'. ముత్యాల అనంత కిశోర్ నిర్మించారు. ఇటీవలె చిత్రం విడుదలైంది. తాజాగా, ఈ సినిమా ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లోకి అందుబాటులోకి వచ్చిందని మేకర్స్ తెలిపారు.



పూజతో ప్రారంభం

తమిళ నటుడు విజయ్ సేతుపతి కథానాయకుడిగా పూరి జగన్నాథ్ ఓ చిత్రాన్ని తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. సోమవారం ఈ చిత్రాన్ని పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు మేకర్స్. విజయ్‌కుమార్, సంయుక్త, టబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఛార్మీ కౌర్ సమర్పణలో పూరి జగన్నాథ్, జేబీ నారాయణరావు కొండ్రోల్లా సంయుక్తంగా సినిమాను నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రేక్షకులకు విభిన్నమైన అనుభూతిని ఈ సినిమా ద్వారా అందిస్తామని మేకర్స్ పేర్కొన్నారు. ఈ నెల నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుంది.

సున్నితమైన హాస్యంతో...



హీరో రానా దగ్గుబాటి తన నిర్మాణ సంస్థ స్పిరిట్ మీడియా బ్యానర్‌పై రూపొందిస్తున్న చిత్రం 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. నూతన దర్శకురాలు ప్రవీణ పరుచూరి తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా గురించి మేకర్స్ మాట్లాడుతూ "సున్నితమైన హాస్యంతో నిండిన చిత్రమిది. అందర్నీ ఆలోచింపజేస్తుంది. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుంది" అని తెలిపారు. ప్రస్తుతం ఈ చిత్రం నిర్మాణ దశలో ఉంది.

కథలో భిన్న కోణాలుంటాయి

- శ్రీరామ్ వేణు



"తమ్ముడు' సినిమాలో కుటుంబ భావోద్వేగాలు, భిన్న కోణాలు ఉంటాయి. ట్రైలర్‌లో కథ ఎలా ఉండబోతుందో చెప్పాం' అని అన్నారు దర్శకుడు శ్రీరామ్ వేణు. నితిన్ హీరోగా ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'తమ్ముడు'. దిల్ రాజు, శిరీష్ నిర్మించారు. ఈ శుక్రవారం థియేటర్లలో విడుదలవుతున్న సందర్భంగా శ్రీరామ్ వేణు మీడియాతో మాట్లాడుతూ 'ఈ చిత్రానికి సెన్సార్ వాళ్లు కొన్ని కట్స్ చెప్పారు. మేము ఆ కట్స్ వద్దనుకున్నాం. సినిమాలో హీరోతోపాటు ఐదుగురు మహిళా క్యారెక్టర్లు బలంగా ఉంటాయి. 'విక్రమ్'లో కమల్ హాసన్ పాత్ర కథలో ఎలా ట్రావెల్ అవుతుందో అలా ఈ చిత్రంలోనూ ఉంటుంది. ఆర్చరీని కథలో చేర్చాలని చాలా సార్లు అనుకున్నాం. 'తమ్ముడు'లో కుదిరింది. ఆర్చరీ ట్రైనర్‌తో నితిన్‌కు 15 రోజులు శిక్షణ ఇప్పించాం. కథలో ప్రధానంగా బ్రదర్ సిస్టర్ సెంటిమెంట్ ఉన్నా అనేక కోణాల్లో మూవీ సాగుతుంది. 'కాంతారా' చూశాక సప్తమి గౌడ మా మూవీలోని క్యారెక్టర్‌కు బాగుంటుందని అనిపించి తీసుకున్నాం. మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ లోకనాథ్ మంచి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇచ్చారు.

ఓ దినపత్రికలో వచ్చిన ఆర్టికల్ స్ఫూర్తితో 'తమ్ముడు' కథను సిద్ధం చేసుకున్నా. కథ విని దిల్‌రాజు గారు బడ్జెట్ గురించి ఆలోచించకుండా నిర్మించారు. ఈ కథకు సరిపోయే హీరో కోసం వెతికాం. నితిన్ బాగుంటాడని తీసుకున్నాం. లయ పాత్ర కోసం ఒకప్పటి స్టార్ హీరోయిన్‌కి కథ చెప్పాం. ఆమెకు కథ, క్యారెక్టర్ నచ్చింది. కానీ ఆమె వ్యక్తిగత కారణాల వల్ల నటించలేదు. అయితే మరోసారి ఇలాంటి క్యారెక్టర్ వస్తే తప్పకుండా నటిస్తానని చెప్పారు. నా ప్రతి సినిమా ఒక కొత్త జానర్‌లో ఉంటుంది. నేనెప్పుడూ జానర్ రిపీట్ చేయలేదు. నా స్క్రిప్ట్‌లో ఫిమేల్ క్యారెక్టర్లకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఇప్పటి దాకా అలా చేస్తూ వచ్చాను. తరవాత సినిమాకు ఎలా ఉంటుందో ఇప్పుడే చెప్పలేను' అని అన్నారు.

అల్లరి నరేశ్ 'ఆల్కహాల్'



హాస్య చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్న అల్లరి నరేశ్, వైవిధ్యభరితమైన చిత్రాలతోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. అదే కోవలో మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడం కోసం సీతార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు. 'ఫ్యామిలీ డ్రామా' ఫేమ్ మెహర్ తేజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు 'ఆల్కహాల్' అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. కాగా, అల్లరి నరేశ్ సరసన రుహాని శర్మ కథానాయికగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు చిత్రబృందం పేర్కొంది.

కాకినాడ బీచ్ పార్క్‌కు యుద్ధ ట్యాంకర్

ఇనుముతో తయారు చేసిన వెంకటరాయపురం యువకుడు



నాగేంద్ర తయారు చేసిన యుద్ధ ట్యాంకర్

కొత్తపల్లి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం కొమరగిరి శివారు వెంకటరాయపురానికి చెందిన పంపన నాగేంద్ర చెక్కతో తయారు చేసిన యుద్ధ ట్యాంకర్‌ను కాకినాడ బీచ్ పార్క్‌లో పర్యాటకుల వీక్షణ కోసం ఏర్పాటు చేస్తున్నారు. నాగేంద్రకు చిన్నతనం నుంచే మిలటరీలో చేరి దేశానికి సేవా చేయాలన్న కోరిక ఉండేది. 2019లో పదో తరగతిలో ఉండగా అతడు చెక్కతో యుద్ధ ట్యాంకర్‌ను తయారు చేశాడు. అదే ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం నాడు మిలటరీ దుస్తులు ధరించి చెక్కతో తయారుచేసిన యుద్ధ ట్యాంకర్‌ను ప్రదర్శించి మన్ననలను పొందాడు. ఆ ఏడాది చివర్లో మరో యుద్ధ ట్యాంకర్ తయారుచేసి కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రదర్శించి ఎస్పీ మన్ననలతో పాటు నగదు బహుమతి అందుకున్నారు. ఎస్పీ కార్యాలయంలో చెక్క యుద్ధ ట్యాంకర్ ప్రదర్శన చూసిన కాకినాడ బీచ్ పార్క్ ప్రతినిధులు సీహెచ్ రామారావు, ఎస్.రాజశేఖర్.. నాగేంద్రకు మరో ట్యాంకర్ తయారు చేసేందుకు అవకాశం కల్పించారు. అందుకు రూ.1.80 లక్షలు ఇచ్చారు. అన్ని హంగులతో తయారు చేసిన యుద్ధ ట్యాంకర్‌ను నాగేంద్ర వెంకటరాయపురం నుంచి కాకినాడ బీచ్ పార్క్‌కి సోమవారం తరలించేందుకు సిద్ధమయ్యాడు. తాను మిలటరీలో చేరడానికి అవకాశం లేకపోయినా యుద్ధ ట్యాంకర్లు తయారు చేసేందుకు అవకాశం కల్పిస్తున్న వారందరికీ నాగేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీ నేత కోనేరు మురళీకి పుత్రవియోగం

కూటమి నేతలు, ప్రముఖుల దిగ్భ్రాంతి



కోనేరు మురళీని ఓదార్చుతున్న మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం ప్రముఖులు, టీడీపీ నేత కోనేరు మురళీకృష్ణసాయి తనయుడు కోనేరు సుస్మంత్ వెంకట్(26) ఆకస్మిక మృతిచెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వెంకట్ సోమవారం మృతిచెందారు. ఈ పరిణామంతో నగరంలోని కూటమి నాయకులు, ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీటీడీ బోర్డు సభ్యుడు అక్కిన శివ కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, రౌతు సూర్యప్రకాశరావు, గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ, నున్న తిరుమలరావు, డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్, జక్కంపూడి గణేష్, శ్రీఘాకోళ్లపు శివరామసుబ్రహ్మణ్యం, పంతం కొండలరావు, బొల్లినేని సీతావో రామ్మోహనరావు, కాశి నవీన్‌కుమార్, రెడ్డి మణేశ్వరరావు, వాసిరెడ్డి బాబి, నున్న కృష్ణ, ఉప్పులూరి సత్యనారాయణ, కురుకూరి కిషోర్, బొప్పన అచ్యుత్, గుణ్ణం చంద్రమౌళి తదితర ప్రముఖులు కోనేరు మురళీ నివాసానికి చేరుకుని వెంకట్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మంత్రి దుర్గేష్.. మురళీని ఓదార్చారు. మధ్యాహ్నం నగరంలో వెంకట్ అంతిమయాత్ర సాగింది. వేలాది మంది పాల్గొన్నారు. కోటిలింగాల కైలస భూమిలో అంత్యక్రియలు నిర్వహించారు.

అనపర్తిలో న్యాయవాదులు విధుల బహిష్కరణ

బిక్కవోలు పోలీసుల తీరుకు నిరసన



అనపర్తిలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

అనపర్తి, జూన్ 30(ఆంధ్రజ్యోతి): అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించారు. బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో న్యాయవాది పినిపే వెంకట రామకృష్ణపై పంచాయతీ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదుకు కేసు నమోదు చేసిన బిక్కవోలు పోలీసులు కౌంటర్ కేసుగా రామకృష్ణ భార్య ఇచ్చిన ఫిర్యాదుపై కేసును నమోదు చేయకుండా కాలయాపన చేస్తున్నారని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు మేడపాటి రవిషణ్ముఖరెడ్డి మాట్లాడుతూ ఇటీవల పందలపాకలోని తమ వీధిలో చెత్త తొలగించకపోవడంపై పారిశుధ్య కార్మికులను న్యాయవాది వెంకటరామకృష్ణ ప్రశ్నించారు. దీంతో ఈ అంశాన్ని పోలీసు కేసు వరకు తీసుకెళ్లారని, అక్కడ జరిగిన అంశంపై రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదును బిక్కవోలు ఎస్ఐ వి.రవిచంద్రకుమార్ పట్టించుకోలేదని ఆయన తీరుకు నిరసనగా సోమవారం అనపర్తి, ఆలమూరు, రామచంద్రపురం న్యాయస్థానాల వద్ద బార్ అసోసియేషన్ ప్రతినిధులు విధులను బహిష్కరించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

అడ్వకేట్ భార్య ఫిర్యాదుపై కేసు

బిక్కవోలు, జూన్ 30(ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక గ్రామ కార్యదర్శిపై అదే గ్రామానికి చెందిన అడ్వకేట్ పినిపే రామకృష్ణ భార్య సునీత ఇచ్చిన ఫిర్యాదుపై ఆదివారం రాత్రి కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వి.రవిచంద్రకుమార్ సోమవారం తెలిపారు. తమ ఏరియాలో పారిశుధ్య పనులు సక్రమంగా చేయడం లేదని సునీత భర్త రామకృష్ణ పలుమార్లు పంచాయతీకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 26న అడ్వకేట్ ఇంటి ముందు ఉన్న చెత్తను తొలగించడానికి పారిశుధ్య సిబ్బంది వచ్చి ఇంటిలో వున్న సునీతతో అసభ్యకరంగా మాట్లాడారు. బయటకు రమ్మని చెత్త ఫొటోలు పేరుతో ఆమెను ఫొటోలు తీయగా.. సునీత ఫొటోలు డిలీట్ చేయమనడంతో ఆమెను దుర్భాషలు ఆడారు. సెక్రటరీ చెబితే చెత్త తీస్తామని చెప్పి వెళ్లిపోయారు. దాంతో అడ్వకేట్ రామకృష్ణ సెక్రటరీని అడగగా ఆయన జవాబు చెప్పకపోవడంతో వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వివరించారు.

ఉమ్మడి జిల్లాలో ఆర్పీలకు
1,004 ట్యాబ్‌లు

కార్పొరేషన్(కాకినాడ), జూన్ 30(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో పని చేస్తున్న ఆర్పీలకు, సిబ్బందికి, కమ్యూనిటీ ఆర్గనైజర్లకు మొత్తం 1,004 ట్యాబ్‌లు అందజేశారు.కాకినాడ జిల్లాకు 433, అంబేద్కర్ కోనసీమ జిల్లాకు 133, తూర్పుగోదావరి జిల్లాకు 320 ట్యాబ్‌లను ఆర్పీలకు అందజేయగా మిగిలిన 118 ట్యాబ్‌లు ఆయా జిల్లాల్లోని సిబ్బందికి, కమ్యూనిటీ ఆర్గనైజర్లకు అందించినట్లు మెప్మా పీడీ ప్రియంవద తెలిపారు.

ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

ధవళేశ్వరం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): గోదావరికి వరదలు సీజన్ ప్రారంభం కావడంతో వరద సమాచారం అందజేయడానికి ధవళేశ్వరం హెడ్ వర్క్స్ డివిజన్ల 24గంటలు పని చేసే విధంగా ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు హెడ్ వర్క్స్ ఈఈ జి.శ్రీనివాసరావు తెలిపారు.వరద సమాచారం అవసరమైన వారు 0883 2417066 ల్యాండ్‌లైన్ నెంబర్లో సంప్రదించి వరద సమాచారాన్ని తెలుసుకోవచ్చన్నారు. జూలై నుంచి సెప్టెంబరు వరకు ఈ కంట్రోల్ రూమ్ పని చేస్తుందన్నారు.

ప్రజారోగ్యంలో గ్రామీణ వైద్యులు భాగస్వాములవ్వాలి

కాకినాడ సిటీ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టే ప్రజారోగ్య కార్యక్రమాల్లో గ్రామీణ వైద్యులు భాగస్వాములు కావాలని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, కాకినాడ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు.కాకినాడలోని సోమవారం ఆయన అధ్యక్షతన ఆర్ఎంపీల సర్వసభ్య సమావేశం జరిగింది.జీజీహెచ్ అనస్తీషియా హెచ్‌వోడీ డాక్టర్ ప్రసన్నకుమార్, ఆర్థోపెడిక్ బొండా సూర్యారావు, చెస్ట్ ఫిజీషియన్ ముత్తా వంశీకృష్ణ, డెంటల్ స్పెషలిస్ట్ చైతన్య విచ్చేసి మాట్లాడారు. సీఎంఈ సెమినార్ నిర్వహించారు. పలువురు వైద్యులు, ప్రాక్టీషనర్లను సత్కరించారు.

మలకపల్లి హైస్కూల్లో మధ్యాహ్న భోజనం భేష్

'తూర్పు' కలెక్టర్ ప్రశంస



స్కూల్లో భోజనం చేస్తున్న కలెక్టరు ప్రశాంతి, ఆర్డీవో సుస్మిత, జేసీ చిన్నరాముడు

తాళ్లపూడి, జూన్ 30(ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం మలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం చాలా బాగుందని కలెక్టరు పి.ప్రశాంతి ప్రశంసించారు. సోమవారం పాఠశాలకను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టరు మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న తీరును పరి శీలించారు. సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. భోజనం చాలా బాగుందన్నారు. ప్రతిరోజూ ఇలాగే ఉంటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు, ఆర్డీవో రాణీ సుస్మిత కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టరు విద్యార్థులతో ముచ్చటించారు. భవిష్యత్‌లో ఏమి కావాలని అనుకుంటున్నారంటూ కుశల ప్రశ్నలు వేశారు. విద్యార్థులు కూడాఅంతే ఉత్సాహంతో సమాధానాలిచ్చారు. కార్యక్రమంలో డీఈవో కె.వాసుదేవరావు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

46 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు..



రాజమహేంద్రవరం మునిసిపల్ హైస్కూలు 1975-76 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

రాజమహేంద్రవరం కల్చరల్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక గోదావరి పుష్కరాల రేవు పక్కనున్న మునిసిపల్ హైస్కూలు 1975-76 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సాయంత్రం గౌతమ్ ఘాట్‌లోని టీచర్స్ అసోసియేషన్ హాలులో సందడిగా జరిగింది. పూర్వ విద్యార్థులు లక్కోజు వీరభద్రరావు, ఏఎన్‌వీ ప్రసాద్ ఆధ్వర్యంలో 46 సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆనాడు తరగతి గదుల్లో చేసిన అల్లరి చేష్టలు, మధురానుభూతులను జ్ఞాపకం చేసుకుని రోజంతా ఆనందంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు రుక్మాబాయి, బీకేడీ స్వరాజ్యలక్ష్మి, విశ్వనాథ భవానీ శంకరం, గొర్రెల వెంకట రామకృష్ణలను ఘనంగా సత్కరించారు. వివిధ నగరాలు, పట్టణాల్లో స్థిరపడిన 45 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమం పూర్వ విద్యార్థులు పి.రాము, నీలం శ్రీనివాస్, కత్తుల పెరుమాళ్లరాజు, పుట్రేవు ప్రసాద్, కొల్లూరి ప్రసాద్, గట్టుపల్లి సత్యనారాయణ, బోడా వి.ఆనంద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

'నూరు శాతం సబ్సిడీతో విత్తనాలు, ఎరువులివ్వాలి'



సమావేశంలో మాట్లాడుతున్న టాన్యా

రంపచడవరం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ, పేద రైతాంగానికి నూరు శాతం సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు, వడ్డీలేని రుణాలు ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) జాతీయ అధ్యక్షురాలు పి.టాన్యా కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఏఐకేఎంఎస్, న్యూడెమోక్రసీ డివిజన్ కార్యవర్గం ఆధ్వర్యంలో బహిరంగ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా టాన్యా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో రైతులు, కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలానికి అందజేశారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు మడకం జోగమ్మ, వింజమళ్ల చిట్టిబాబు, కుంజా దూలయ్య, పల్లాల లచ్చిరెడ్డి, కత్తుల బాలురెడ్డి, ఐ.వి.రమణ, పీవోడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి పల్లాల అనసూయ, పల్లాల ధర్మారెడ్డి, సర్పంచ్ పల్లాల ఆదిలక్ష్మి, వలసవాడ కాంతమ్మ, అన్నిక పండమ్మ, పల్లాల సుగ్గిరెడ్డి, పల్లాల రాజారెడ్డి పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా..

కాకినాడలో పూరీ జగన్నాథుడి రథ యాత్ర
అధికసంఖ్యలో హాజరైన భక్తులు

కార్పొరేషన్ (కాకినాడ), జూన్ 30 (ఆంధ్రజ్యోతి): పూరీ జగన్నాథుడి రథ యాత్ర సోమవారం కాకినాడలో అంగ రంగ వైభవంగా జరిగింది. హరినామ సంకీర్తనలు, యువతుల కోలాట భజ నలు, యువకుల డప్పు వాయిద్యాలతో వే లాది మంది రథం వెంట సాగారు. ఇస్కా న్ కాకినాడ శాఖ బాధ్యులు అనంత శేష దాస్ ఆధ్వర్యంలో సోమవారం సాయం త్రం మధురానగర్‌లోని గోకులం ప్రాంగ ణం వద్ద జగన్నాథుడు, సుభద్ర, బలరా ముడు కొలువైన రథాన్ని ఇస్కాన్ రాజ మహేంద్రవరం శాఖ బాధ్యులు సత్య గోపీనాథ్ ప్రభూజీ ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. మెహర్‌నగర్, భాను గుడి కూడలి, మెయిన్‌రోడ్డు, దేవాలయం వీధి, గోల్డ్ మార్కెట్ సెంటర్, సినిమా రో డ్డు మీదుగా సూర్యకళామందిరం వద్దకు చేరుకుంది. ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా పో లీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో ప్రశాంతంగా సాగింది. రాత్రి సూర్యకళా మందిరంలో జగన్నాథుడు, సుభద్ర, బాల రాములకు జరిపిన ప్రత్యేక పూజలను తిలకించేందుకు భక్తులు అశేష సంఖ్యలో తరలివచ్చారు. పూజల అనంతరం విశేష హారతులు ఇచ్చారు. పూరీ జగన్నాథుడి వైభవాన్ని, మహిమలను సత్య గోపీనాథ్ ప్రభూజీ ప్రవచించారు. ఇస్కాన్ కాకినా డ బాధ్యులు అనంత శేషదాస్ మాట్లాడు తూ పూరీలో జరిగే రథోత్సవ అనుభవం, స్వామి కరుణ కటాక్షాలు కలగాలనే సంక ల్పంతోనే ఇక్కడ రథో త్సవం నిర్వహించామ న్నారు. విందు ప్రసా దాన్ని వందలాది మం దికి పంపిణీ చేశారు.


పూరీ జగన్నాథుడి రథాన్ని లాగుతున్న భక్తులు


డప్పులు వాయిస్తున్న యువతులు


రథంలో జగన్నాథుడు, సుభద్ర, బలరాములు

సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్‌గా రాజారావు


బాధ్యతలు స్వీకరిస్తున్న రాజారావు

మోతుగూడెం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): చింతూరు మండలం మోతుగూడెంలో సోమవారం ఏపీ జెన్కో సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్‌గా కె.వెంకట రాజారావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. విజయవాడ విద్యుత్ సౌధాల సూప రింటెండెంట్ ఇంజనీర్‌గా పని చేస్తూ పదో న్నతిపై ఏపీ జెన్కో లోయర్ సీలేరుకు వచ్చా రు. సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ చిన్న కామేశ్వరరావు, ప్లాంట్ మేనేజర్ భీమవరపు బాలకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్ వరప్రసాద్, సీనియర్ ఎకౌంటు ఆఫీసర్ వరప్రసాద్ ఉద్యో గస్తులు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు.

కాకినాడ ఎస్పీకి కృతజ్ఞతలు

కాకినాడ క్రైం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): రా జస్థాన్‌కు చెందిన ప్రస్తుతం కాకినాడ జిల్లా కరప గ్రామంలో నివాసంఉంటున్న 15 ఏళ్ల బాలికను అదే ప్రాంతానికి చెందిన ఓ యువ కుడు ప్రేమపేరుతో గత నెల 8న కిడ్నాప్ చేసిన విషయం తెలిసిందే. బాలిక తల్లిదం డ్రుల ఫిర్యాదు మేరకు ఎస్పీ జి.బిందుమాధవ్ ఆదేశాల మేరకు కాకినాడ రూరల్ సీఐ డీఎస్ చైతన్యకృష్ణ, కరప ఎస్ఐ టి సునీ త తమ బృందాలతో సాంకేతికత సహాయంతో ఈనెల 28న బాలిక కర్ణాటక రాష్ట్రంలో ఉన్న ట్టు గుర్తించి సురక్షితంగా పోలీసులు తల్లిదండ్రు లకు అప్పగించారు. ఈ నేపథ్యంలో బాలిక తల్లిదండ్రులు బంధువులతో కలిసి సోమ వారం జిల్లా పోలీస్ కార్యాలయనానికి వచ్చి ఎస్పీ బిందుమాధవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జైలు, జరిమానా

కాకినాడ క్రైం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన 19 మందికి జైలు, జరిమానా విధిస్తూ కా కినాడ 3వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ డి.శ్రీదేవి సోమవారం తీర్పు చెప్పా రు. కాకినాడ ట్రాఫిక్-1, 2 సీఐలు ఎన్.రమేష్, డి.రామారావు తమ సిబ్బందితో ఆదివారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. మోతాదు దాటి మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని బ్రీత్ ఎనలైజర్లతో పరిక్షించగా 19 మంది పట్టుబడ్డారు. వారిని సోమవారం కోర్టులో హాజరుపర్చగా 13 మందికి రెండు రోజులు చొప్పున జైలు శిక్ష, మరో ఆరుగురికి ఒక్కొక్కరికి రూ. 10వేలు చొప్పున జరిమానా విధించినట్టు సీఐ రమేష్ పేర్కొన్నారు.

మరిడమ్మ జాతరలో అశ్లీల నృత్యాలు

- మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి కొట్టుకున్న యువకులు
- భయబ్రాంతులకు గురైన ప్రజలు
- నియంత్రించలేకపోయిన పోలీసులు


జాతరలో అశ్లీల నృత్యాల ప్రదర్శన

పెద్దాపురం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): భక్తిభావం ఉప్పొంగాల్సిన జాతరలో అశ్లీల నృత్యాలు హోరెత్తాయి. వాటిని అడ్డుకోవాల్సిన పోలీసులు చోద్యం చూశారు. కాకినాడ జిల్లా పెద్దాపురం పట్టణంలో మరిడమ్మ జాతర సంద ర్భంగా స్థానిక చాపలవీధి సంబరం కార్యక్రమం ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక దర్గా సెంటర్ ప్రాంతంలో భారీ స్టేజీ నిర్మిం చి యువతులతో అశ్లీల నృత్యాల ప్రదర్శన ని ర్వహించారు. భారీ డీజే సాంగ్స్‌తో హోరెత్తిం చారు. దీంతో పెద్ద సంఖ్యలో జనం అక్కడకు చే రారు. మద్యం తాగిన పలువురు యువకులు మ త్తులో జోగుతూ ఘర్షణలకు దిగారు. పరస్పరం ఒకరిపై ఒకరు విచక్షణారహితంగా రాళ్లతో దాడి చేసుకున్నారు. సమీపంలో మద్యం దుకాణం ఉండడంతో పరిస్థితి మరీ భయానకంగా మారింది. అక్కడి వాతవరణం చూసి సంబరాన్ని తిలకించడానికి వచ్చిన ప్రజలు, మహిళలు భయబ్రాంతులకు గురయ్యారు. ఈ పరస్పర దాడుల్లో గాయపడిన యువకులను స్థానిక ఆసుపత్రికి తరలిస్తే అక్కడ సైతం వారు మత్తు లో ఘర్షణకు దిగి ఆసుపత్రిలో భయానక వాత వరణం సృష్టించారు. అశ్లీల నృత్యాల నిర్వహణకు స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిళ్లే కారణమని, అందుకే పోలీసులు వారికి తలొగ్గి అశ్లీల నృత్యాలు నియంత్రించకుండా అక్కడ ప్రేక్షకపాత్రకే పరిమి తమయ్యారని పలువురు చర్చి ంచుకుంటున్నారు. దీనిపై వి చార ణ చేసి సంబంధిత వ్య క్తులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


మద్యం మత్తులో ఘర్షణ పడుతున్న యువకులు

కెరటాల ఉధృతికి తిరగబడిన బోటు

ఉప్పాడలో స్వల్పగాయాలతో ఒడ్డుకు చేరుకున్న ముగ్గురు మత్స్యకారులు

కొత్తపల్లి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): సముద్రంపైకి వేటకు వెళ్లిన మత్స్యకారుల బోటు కెరటాల ఉధృతికి తిరగబడింది. ఈ సంఘటనలో వేట చేసేందుకు వెళ్లిన ముగ్గురు మత్స్యకారులు స్వల్పగాయా లతో ఒడ్డుకు చేరుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడకు చెందిన బొందు మసేను ఇంజన్ బోటుపై అదే గ్రామా నికి చెందిన చేపల అప్పారావు, శ్రీహరి అనే మత్స్యకారులు సోమవారం తెల్లవా రుజామున మినీ హార్బర్ నిర్మాణ ప్రాంతం నుంచి వేటకు బయలుదేరారు. హార్బర్ నుంచి సముద్రం లోపలకు బోటు వెళ్లే సమయంలో కెరటాల ఉధృతికి బోటు తిరగబడింది. దీంతో బోటుపై ఉన్న ముగ్గురు మత్స్యకారులు సము ద్రంలోకి దూకి స్వల్పగాయాలతో ఒడ్డుకు చేరుకున్నారు. కెరటాల ధాటికి తలకిందులైన హార్బర్ నిర్మాణంలో ఉన్న బండరాళ్లను ఢీకొన డంతో బోటు బాగా పాడైందని మత్స్యకారులు చెబుతున్నారు. బోటు పాడవడం వల్ల సుమారు రూ.3లక్షల నష్టం వాటిల్లిందని బోటు యజమాని మసేను ఆవేదన వ్యక్తం చేశాడు.


ఉప్పాడ మినీ హార్బర్ ప్రాంతంలో కెరటాల ఉధృతికి తిరగబడిన బోటు

'అవినీతికి పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించాలి'

కాకినాడ సిటీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): అవినీతికి పాల్పడి గతంలో ఒకసారి సస్పెండ్ అయినా అదే తీరుతో అవినీతికి పాల్పడుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెం ట్‌ను తొలగించాలని కాకినాడ జిల్లా పిఠాపురం మండలం బి.కొత్తూరు గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ వద్ద గ్రామస్తులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా గ్రామ కూటమి నాయకుడు ఎమ్ముల సత్తిబాబు మాట్లాడుతూ 2023-24 సంవత్సరం సోషల్ ఆడిట్ రిపోర్ట్‌లో ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతి ఆరోపణలు చేర్చారన్నారు. అలాగే ఇటీవల ఏపీడీ వచ్చి గ్రామ సభ పెట్టి ఉపాధి హామీ కూలీల సమక్షంలో విచారణ జరపగా ఆయన చేసిన ఆరోపణలు రుజువయ్యాయన్నారు. దీని పై కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే గ్రామస్థులంతా తాడేపల్లి వెళ్లి ము ఖ్యమంత్రి చంద్రబాబునాయడుకు వినతిపత్రం సమర్పిస్తామన్నారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు దుడ్డు రాం బాబు, అనుసూరి సత్తిబాబు, దుడ్డు నాగబాబు, శ్రీపతి సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

సత్యదేవుడికి జన్మనక్షత్ర పూజలు


ప్రత్యేక అలంకరణలో స్వామి,అమ్మవార్లు

అన్నవరం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): రత్న గిరివాసుడైన సత్యదేవుడి జన్మనక్షత్రం మఖ సందర్భంగా సోమవారం మూలవరులకు జ న్మనక్షత్ర పూజలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. వేకువజామున 2గంటలకు మూలవరులను సుప్రభాతసేవతో మేల్కొలిపి అభ్యంగనస్నానమాచరింప చేశారు. మహాన్యా సపూర్వక రుద్రాభిషేకం అనంతరం పంచామృ తాలతో అభిషేకం నిర్వహించారు. ఈ సంద ర్భంగా నూతన పట్టువస్త్రాలను ధరింపచేసి వివిధ సుగంధభరిత పుష్పాలతో అలంకరింప చేశారు. ప్రత్యేక పూజల సందర్భంగా 6.30కి సర్వదర్శనాలు ప్రారంభించారు. 9 గంటలకు యాగశాలలో ఆయుష్యహోమం నిర్వహించి 11 గంటలకు పూర్ణాహుతి గావించారు.

3,4 తేదీల్లో డాక్టర్ విజయ్‌కుమార్ పర్యటన

అమలాపురం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): మాల సంక్షేమ సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధ్యక్షుడు డాక్టర్ పెదపూడి విజ య్‌కుమార్ ఈనెల 3, 4 తేదీల్లో ఉమ్మడి తూ ర్పుగోదావరి జిల్లాలో పర్యటిస్తారు. ఈమేరకు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డి.పెద్దిరాజు ఓ ప్రకట నలో తెలిపారు. ఈనెల 3న తాడేపల్లి నుంచి వచ్చి తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్క ర్ కోనసీమ జిల్లాల్లో పర్యటించనున్నట్టు తెలి పారు. 4వ తేదీన శుక్రవారం కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో ప్రింట్ అండ్ ఎ లక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో ప్రెస్ కాన్ఫ రెన్సు నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు.

జాతీయ రహదారిపై కారు దగ్ధం


చింతూరు, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): చింతూరు - భద్రాచలం జాతీయ రహదారిపై కారు దగ్ధమైంది. అల్లూరి జిల్లా చింతూరు మండలం బొడ్డుగూడెం పరిసర ప్రాంతంలో సోమవారం ఈ ఘటన జరిగింది. దగ్ధమవు తున్న ప్రదేశంలో కారుకు చెందిన వ్యక్తులు ఎవరూ కానరాలేదు. దీంతో కారు దగ్ధమవ డానికి గల కారణాలు తెలియరాలేదు. షార్ట్ సర్క్యూట్ కారణం కావొచ్చన్న అభిప్రాయాలు ఉన్నాయి. బాధితులు ఎటువంటి సమాచారం, ఫిర్యాదు కానీ ఇవ్వలేదని ఎస్ఐ పి.రమేష్ తెలి పారు. దీంతో వీఆర్వో నుంచి ఫిర్యాదు తీసు కుని దర్యాప్తు చేయనున్నట్టు చెప్పారు. కారు రిజిస్ట్రేషన్ వివరాలు మేరకు ఒడిస్సాకు చెంది ఉండి ఉండొచ్చని భావిస్తున్నామని తెలిపారు.


భద్రాచలం - చింతూరు జాతీయ రహదారిపై దగ్ధమవుతున్న కారు

చిరుద్యోగికి రూ.10లక్షల ఆర్థిక చేయూత


బండారులంకలో నరసింహారావు దంపతులను సత్కరించి చెక్కు అందించిన పూర్వ విద్యార్థులు

అమలాపురం రూరల్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలా పురం మండలం బండారులంక జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో 43 ఏళ్లుగా ఫుల్‌టైమ్ కంటింజెంట్ ఉద్యోగిగా పని చేసి సోమవారం పదవీ విరమణ చే సిన చిరుద్యోగి యనమదల నరసింహారావును పూ ర్వ విద్యార్థులు, పూర్వపు ఉపాధ్యాయులు అపూర్వ స్థాయిలో సత్కరించారు. ప్రభుత్వ పరంగా ఏవిధమై న ఆర్థిక ప్రయోజనాలు చేకూరని ఆ చిరుద్యోగికి పూ ర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు తమ వంతు గా రూ.10లక్షల ఆర్థిక చేయూతను అందించారు. పా ఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్ఎల్వీ బాల అధ్యక్షత న జరిగిన వీడ్కోలు సన్మాన సభలో సర్పంచ్ పెను మాల సునీత, ఎంపీటీసీ సభ్యులు అంకం హిమభా రతి, గుత్తుల జానకీలక్ష్మి, కామిశెట్టి కుసుమ, కమిటీ చైర్మన్ బట్టు సుజాత, స్థలదాతలు బాసిన శివన్నా రాయణ, పేరి రాంబాబు, ఉప్పుగంటి బాస్కరరావు పాల్గొని నరసింహం సేవలను కొనియాడారు. పూర్వ విద్యార్థులంతా బ్యాచ్‌ల వారీగా నరసింహం-శ్రీకళ దంపతులకు దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో స త్కరించి ఆర్థికసాయం చెక్కులను అందించారు. పూ ర్వ విద్యార్థుల అపూర్వ కృషిని పలువరు వక్తలు కొ నియాడారు. సమగ్ర శిక్ష జిల్లా అధికారి డాక్టర్ ఎంఏ కే భీమారావుతో పాటు పలువురు పాల్గొన్నారు.


పచ్చని కొండలపై పొగమంచు

- మోతుగూడెం (ఆంధ్రజ్యోతి)


చింతూరు మండలం మోతుగూడెం పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ సుకుమామిడి గ్రామం సమీపంలో పచ్చని కొండలపై పొగ మంచు అందంగా పరుచుకుంది

నేడు ఎన్నెన్ని 'రోజు'లో

అన్నీ ప్రత్యేకమే!



ప్రతి రోజూ ఏదో ఒక ప్రత్యేకత ఉండాలని కోరుకుంటాం మనం. కానీ ఒకే రోజున ఎన్నెన్నో ప్రత్యేకతలు ఉండడం అరుదు. అటువంటి రోజుల్లో జూలై 1 ని ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. సంవత్సరంలో కొన్ని రోజులకు మాత్రం జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రత్యేకతలుంటాయి. ఏడాదిలో ఇప్పటికే సగం రోజులు గడిచిపోయాయి. సెకండ్ హాఫ్ మొదలవుతుంది. సెకండ్ హాఫ్ మొదటి రోజే ఎన్నో ప్రత్యేకతలను సంతరించుకోవడం విశేషం. మనుషులు జరుపుకునే పుట్టినరోజుల మాదిరిగానే సంస్థలకు, సంఘాలకు కూడా కొన్ని ప్రత్యేక రోజులుంటాయి.




జూలై 1 అనగానే గ్రామీణ ప్రాంత వైద్యుల నుంచి అంతర్జాతీయ స్థాయిలో కీర్తినార్జించిన డాక్టర్ల వరకు అంతా 'వైద్యుల దినోత్సవం'గా జరుపుకుంటారు. డాక్టర్ బీసీ రాయ్ జయంతిని డాక్టర్స్ డేగా ఏటా నిర్వహించుకుంటున్నారు.

కెనరా బ్యాంకును 1906 జూలై 1న, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాను 1955 జూలై 1న స్థాపించారు. దాంతో ఈ రెండు బ్యాంకులూ ఈ రోజును వ్యవస్థాపక దినోత్సవంగా జరుపుకుంటున్నాయి.



ఎంత పెద్ద సంస్థలకైనా, వ్యాపారాలకైనా కచ్చితమైన లెక్కలుండాలి. లెక్క తప్పిందా అంతే సంగతులు. అందుకే అంకెల మాంత్రికులుగా పేరొందిన చార్టెర్డ్ అకౌంటెంట్స్ లేకుండా వ్యాపారాల లెక్కలు తేలవు. ఇటువంటి వారికి కూడా ఒక రోజుండండోయ్. అదే 'చార్టెర్డ్ అకౌంటెంట్స్ డే'. 1949 జూలై 1న చార్టెర్డ్ అకౌంటెంట్లను స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థగా ఏర్పాటుచేశారు. అప్పట్నుంచీ చార్టెర్డ్ అకౌంటెంట్స్ డే నిర్వహిస్తున్నారు.

భవనాల నిర్మాణ రూపకర్తలైన ఆర్కిటెక్చర్లకు ఒక ప్రత్యేకమైన రోజుంది. ఆధునిక కాలంలో ఆర్కిటెక్చర్లకు అంతర్జాతీయంగా గుర్తింపు లభించింది. అందమైన గృహాలు, కట్టడాలు నిర్మించుకునేందుకు జనం పోటీప డుతుండడంతో వారికి డిమాండు పెరిగింది. ప్రతిఏటా జూలై 1న ఆర్కిటెక్చర్స్ డే నిర్వహించుకుంటారు.



ఇన్ని ప్రత్యేకతలు కలిగిన ఈ రోజుకు మరికొన్ని విశేషాలు ఉన్నాయి. ఇండియాలో తొలిసారిగా పోస్టుకార్డును జూలై 1 నే ప్రవేశపెట్టారు. రోదసిలో మృతిచెందిన ప్రముఖ వ్యోమగామి కల్పనాచావ్లా జయంతి కూడా ఇదే రోజు.



- అమలాపురం రూరల్ (ఆంధ్రజ్యోతి)

హత్యకు దారి తీసిన సెల్‌ఫోన్ గొడవ

- మద్యం మత్తులో స్నేహితుడి పీక కోసిన వ్యక్తి
- అరెస్ట్ చేసిన పోలీసులు
- తొండంగి మండలం గడ్డిపేట శివారు రామారావుపేట కాలనీ వద్ద ఘటన

తొండంగి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తొండంగి మండలం పెరుమాళ్ళపురం పంచాయితీ గడ్డిపేట శివారు రామారావుపేట కాలనీ వద్ద ఆదివారం రాత్రి సెల్ ఫోన్ నిమిత్తం స్నేహితుల మధ్య జరిగిన గొడవ వ్యక్తి హత్యకు దారి తీసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్యం జిల్లా జియ్యమ్మ వలస మండలం పరసపాడు గ్రామానికి చెంది న శెట్టి వెంకటనాయుడు (30) పెరుమాళ్ళపు రం క్విలే కంపెనీలో ఫిట్టర్‌గా పని చేస్తూ రామా రావుపేట శివారు కాలనీలో సబ్ కాంట్రాక్టర్‌తో కలిసి ఉంటున్నాడు. వారుంటున్న ఇంటికి దగ్గ రలో ఉన్న బీహార్‌కు చెందిన అలోక్ కుమార్‌తో అతడికి స్నేహం ఉంది. ఆదివారం రాత్రి ఇద్దరూ పూర్తిగా మద్యం తాగి ఉన్న సమయంలో అలోక్ కుమార్ సెల్‌ఫోన్ కనపడక పోవడంతో వెంకట నాయుడిని ప్రశ్నించాడు. సెల్ ఫోన్ ఇవ్వకపోతే చంపేస్తానని చెప్పి పదునైన ఆయుధంతో పీక కోయడంతో వెంకట నాయుడు అక్క డికక్కడే మృతిచెందాడని పోలీసులు తె లిపారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, తుని రూ రల్ సీఐ చెన్నకేశవరావు, ఎస్ఐ జగ న్మోహన్ సంఘటనా స్థలికి చేరుకుని పరిశీలిం చారు. డాగ్ స్క్వాడ్‌ను రప్పించగా నిందితు డు ఉన్న పరిసరాల్లో సంచరించింది. దీంతో నింది తుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


ఫైల్‌ఫోటో


హత్యకు గురైన నాయుడు

గంగలకుర్రు అగ్రహారంలో అగ్నిప్రమాదం

రూ.5 లక్షల ఆస్తినష్టం

అంబాజీపేట, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ఓ ఇంట్లో అగ్నిప్రమాదం సంభవించి గృహోపకరణ వస్తువులు ఆహుతయ్యాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారం గ్రామానికి చెంది న ఆర్ఎంపీ వైద్యుడు షేక్ నుర్జహాన్ ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. ఇంట్లోని ఫ్రిజ్, వెండి వస్తువులు, పాస్‌పోర్టు, టేకు మంచం, ఐదు కాసుల బంగారం, సర్టిఫికెట్లు తదితర వస్తువులు కాలి బూడిదయ్యాయి. అమలాపురం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు, నాయకులు గన్నవరపు శ్రీనివాస్, విత్తనాల శేఖర్, ఎం.ఎం.శెట్టి, మట్టపర్తి చంద్రశేఖర్, పంచాయతీ కా ర్యదర్శి మౌనిక, వీఆర్వో జి.నాగలక్ష్మి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.


అగ్నికి ఆహుతైన గృహోపకరణ వస్తువులు

180 కిలోల గంజాయితో ఇద్దరి అరెస్ట్

దేవీపట్నం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా దేవీపట్నం మండలం ఇందుకూ రుపేట గ్రామ సమీపంలో ఆటోలో తరలిస్తున్న గంజాయిని సోమవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ దేవ దత్తు ఆధ్వర్యంలో ఎస్‌టి ఎఫ్ ఇన్‌స్పెక్టర్ త్రినా ద్, రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్, ఎస్ఐ పైడేశ్వరరావు ఇందుకూరుపేట గ్రామ సమీపం లో రూట్ వాచ్ చేస్తున్న సమయంలో ఆటోలో గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 180 కిలోల గంజాయి స్వాధీనపరచుకున్నారు. గంజాయి రవాణాకి ఉపయోగించిన ఆటో సీజ్ చేసినట్టు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు.


ఇందుకూరుపేటలో పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయితో నిందితులు

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

కార్పొరేషన్ ఇన్‌చార్జి మేనేజరుగా సీతారామ్

కార్పొరేషన్ (కాకినాడ), జూన్ 30 (ఆంధ్రజ్యోతి): కాకినాడ నగరపాలక సంస్థ మేనేజరుగా ఇప్పటివరకు పనిచేసిన కర్రి సత్య నారాయణ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. దీంతో జనరల్ సెక్షన్ సూపరింటెండెంట్ సీతారామ్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తూ కమిషనరు భావన ఉత్తర్వులు జారీ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప

'ప్రజల్లోకి ప్రభుత్వ విజయాలు'

సామర్లకోట, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన విజయాలను నియోజకవర్గంలోని ప్రజలకు వివరించేందుకు టీడీపీ శ్రేణులంతా సమాయత్తం కావాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పిలుపునిచ్చారు. టీడీపీ పెద్దాపురం నియోజకవర్గ బూత్ స్థాయి, క్లస్టర్ స్థాయి ప్రతినిధుల సమావేశం సోమవారం సాయంత్రం పట్టణంలోని రైతు భవన్‌లో ఎమ్మెల్యే చినరాజప్ప అధ్యక్షతన జరిగింది. పార్టీ పరిశీలకుడు కె.శివశంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ 'సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమాన్ని వచ్చే నెల 2న చదలాడ తిరుపతిలోని శృంగారవల్లభస్వామి చెంత నుంచి ప్రారంభిస్తామని చెప్పారు. ఇందులో పార్టీ, ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల అమలుకు ఎవరు బాగా కష్టించి పనిచేస్తారో వారి సేవలను గుర్తించి తగిన సమయంలో తగిన రీతిలో పార్టీలో ప్రాధాన్యం కల్పిస్తారని చెప్పారు. నాయకులు రాజా సూరిబాబురాజు, పాలకుర్తి శ్రీనుబాబు, కంటే జగదీష్‌మోహన్, తోటకూర శ్రీనివాసు, ముసిరెడ్డి శ్రీరాములు, రంధి సత్యనారాయణ, మొయిళ్ళ కృష్ణమూర్తి, బడుగు శ్రీకాంత్, వెన్నా పద్మనాభం, అందుగుల జార్జిచక్రవర్తి, తాతపూడి కృష్ణబాబు, బొందల రామలక్ష్మి ప్రసంగించారు. పార్టీ రూపొందించిన యాప్‌లకు చెందిన సమాచారాన్ని, పార్టీ కార్యక్రమాలు నిర్వహించిన తీరును అధిష్ఠానం యాప్‌కు ఎలా అనుసంధానం చేయాలో పరిశీలకుడు శివవంకర్ సమగ్రంగా వివరించారు.

ఆలోచన ఉంటే ఆర్థిక పరిస్థితులు అడ్డురావు

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం సీఈవో ప్రొఫెసర్ చంద్రమౌళి

కాకినాడ రూరల్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): అంకుర సంస్థలు స్థాపించాలనే ఆలోచనుంటే సరికొత్త ఆలోచనలతో విద్యార్థులు తమ ప్రతిభను చూపించగలిగితే ఆర్థిక పరిస్థితులు అడ్డురావని... వారి ప్రతిభకు కేంద్ర ప్రభుత్వ అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ తోడుగా ఉంటుందని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం సీఈవో ప్రొఫెసర్ సి.చంద్రమౌళి పేర్కొన్నారు. కాకినాడ విద్యుత్ నగర్‌లోని ఐడియల్ డిగ్రీ కళాశాలలో 'వ్యాపార వ్యవస్థాపక విద్య ఎందుకోసం' అంశంపై సోమవారం నిర్వహించిన సెమినార్‌కు ఆయన ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్, స్టార్టప్ ఆలోచనల మధ్య ఉండే వ్యత్యాసాన్ని విద్యార్థులకు వివరించారు. ప్రతిఏటా పరిశోధకుల కోసం కేంద్ర ప్రభుత్వం రూ.10వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. మనం జీవిస్తున్న సమాజాన్ని గమనించడం తెలిస్తే సమాజానికి కొత్తగా ఏమి కావాలో విద్యార్థికి తెలుస్తుందని... ఈ ఆలోచన పరిశోధనకు నాంది అవుతుందన్నారు.

కళాశాల కరస్పాండెంట్, కార్యదర్శి పీఎస్ఎస్ కిరణ్ సెమినార్‌ను ప్రారంభించగా ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. అకడమిక్ డైరెక్టర్ మెర్ల రంజిత్, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ కేఎస్ వాసు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు



ధర్నా చేస్తున్న రజక వృత్తిదారుల సంఘం నాయకులు, కార్యకర్తలు

ధర్నాలతో దద్దరిల్లిన కలెక్టరేట్

కలెక్టరేట్ (కాకినాడ), జూన్ 30 (ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండింగు బిల్లులు, వేతనాలు విడుదల చేయాలని, స్కూలు ఆయాలకు బకాయిపెట్టిన ఆరు నెలల వేతనాలను తక్షణం చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షురాలు బేబీరాణి మాట్లాడుతూ కాకినాడ రూరల్ మండలంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులను గుడి పేరుతో, స్కూల్ మేనేజ్‌మెంట్ పేరుతో ప్రతినెలా మామూళ్లు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలల వేతనాలు బకాయిపెడితే ఆయాలు కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. ప్రతి విద్యార్థికి రూ.20లేనిదే వంట వండిపెట్టడం అసాధ్యమన్నారు. వంట గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషుబాబ్జీ, జిల్లా కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, వర్కింగ్ కమిటీ సభ్యులు షేక్ పద్మ, వైసత్యనారాయణ, కాళ్ల నాగేశ్వరరావు, చెక్కల రాజ్‌కుమార్, కరకు సుబ్బలక్ష్మి, మణికంఠ పాల్గొన్నారు.

రజక స్థలాన్ని పరిరక్షించాలి

కొత్తపల్లి మండలం మూలపేటలో రజకులు తరతరాలుగా వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న స్థలాన్ని పరిరక్షించి పట్టాలు మంజూరు చేసి అక్కడ దోబీఘాట్ నిర్మించాలని ఏపీ రజకవృత్తిదారుల సంఘం కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కోనేటి రాజు మాట్లాడుతూ మూలపేటలో రజక వృత్తి స్థలాన్ని సర్వే చేయించి స్థలం చుట్టూ ఆక్రమణలు నిరోధించాలని డిమాండ్ చేశారు. ఆ స్థలాన్ని మూలపేట గ్రామ రజక వృత్తిదారుల సంఘం పేరుతో పట్టా ఇవ్వాలని కోరారు. బీసీ కార్పొరేషన్ నుంచి నిధులు మంజూరు చేయించి అదే స్థలంలో ఆరు బల్లలతో దోబీఘాట్ నిర్మించాలన్నారు. అనంతరం కలెక్టర్ షాన్‌మోహన్‌కు వినతిపత్రం ఇచ్చారు. దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. నాయకులు లింగమహేశ్వరరావు, సీహెచ్ లోవమ్మ, పి.నాగేశ్వరరావు, లోవరాజు, పాలకపాటి లక్ష్మి, పాలెపు రమణ, సీత, దుర్గ, దివ్య పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యువకులు

యువకుల రక్తదానం

కాకినాడ సిటీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు సందీప్ పుట్టినరోజు సందర్భంగా కాకినాడ మెయిన్‌రోడ్డులో గల శ్రీయువసేన బ్లడ్ బ్యాంక్‌లో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. వంద మంది యువకులు రక్తదానం చేశారు. తొలుత శ్రీయువసేన అధ్యక్షుడు బొల్లం సతీష్, చవాకుల సందీప్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. రక్తదానం చేసిన యువకులను అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. నాయకులు తూము బన్ను, ర్యాలి సతీష్, కర్రి శ్రీనివాస్, పితానితేజ, సీహెచ్ దుర్గారావు పాల్గొన్నారు.

మరిడమ్మకు పంచామృతాభిషేకం

పెద్దాపురం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): మరిడమ్మ అమ్మవారి జన్మ నక్షత్రం మఖ సందర్భంగా వేదపండితుల ఆధ్వర్యంలో సోమవారం పంచామృతాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. సహాయ కమిషనరు కె.విజయలక్ష్మి, సిబ్బంది రమణ పాల్గొన్నారు.

వ్యర్థ జలాలు వదులుతున్న రొయ్యల శుద్ధి పరిశ్రమలను నిలుపుదల చేయించాలి

దళిత బహుజన ఫ్రంట్ నేషనల్ కో-ఆర్డినేటర్ తోటి చెంగల్‌రావు



కాకినాడ సిటీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): చిప్పలేరు కాలువలోకి వ్యర్థ జలాలు వదులుతున్న రొయ్యల శుద్ధి పరిశ్రమలను యంత్రాంగం తక్షణం నిలుపుదల చేయించాలని దళిత బహుజన ఫ్రంట్ నేషనల్ కో-ఆర్డినేటర్ తోటి చెంగల్‌రావు డిమాండ్ చేశారు. ఏలేరు, చిప్పలేరు కాలువల్లో చేపలవేట సాగిస్తూ జీవనోపాధి పొందుతున్న యు.కొత్తపల్లి మండలం పొన్నాడ గ్రామం పల్లిపేట మత్స్యకారులు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఆధ్వర్యం వహించిన చెంగల్‌రావు మాట్లాడుతూ ఇటీవల కాకినాడ సెజ్ భూముల్లో ఒకేచోట ఏర్పాటుచేసిన ఐదు రొయ్యల శుద్ధి పరిశ్రమల నుంచి వెలువడుతున్న వ్యర్థ జలాలను చిప్పలేరు కాలువలోకి వదులుతున్నారన్నారు. దీంతో మత్స్య సంపద అంతరించి సుమారు 300 మంది మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయారన్నారు. ఓఎన్జీసీ, రిలయన్స్, జీఎస్పీసీ కంపెనీలు జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు ప్రతినెలా రూ.11,500 చొప్పున నష్టపరిహారం ఇస్తున్నాయన్నారు. పల్లిపేట మత్స్యకారులకు పరిహారం ఇప్పించాలన్నారు. అనంతరం మత్స్యకారులతో కలిసి వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. స్థానిక నాయకులు ఎస్.నాగరాజు, ఎస్.కామేశ్వరరావు, ఇజ్రాయిల్, సత్తిబాబు, భూలోకం, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

పాతవి రద్దు చేస్తారు... ఆమోదిస్తే కొత్తవి చేపట్టరు

పిఠాపురం కౌన్సిల్ సమావేశంలో సభ్యుల ఆగ్రహం

పిఠాపురం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): గతంలో మంజూరు ఇచ్చిన పనులు చేపట్టకుండా రద్దు చేస్తారు... కొత్తవాటిని ఆమోదిస్తే టెండర్లు పిలవరు... ఇదేం తీరు అంటూ కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పిఠాపురం పురపాలక సంఘ కార్యాలయంలో చైర్‌పర్సన్ గండేపల్లి సూర్యావతి అధ్యక్షతన సోమవారం జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో సభ్యులు సమస్యలపై గళమెత్తారు.

టీడీపీ ఫ్లోర్‌లీడర్ అల్లవరపు నగేష్ మాట్లాడుతూ వీధి లైట్లు సక్రమంగా వెలగక వీధులన్నీ అంధకారంలో చిక్కుకున్నాయని, నిర్వహణ అధ్వానంగా మారిందన్నారు. బిల్లులు చెల్లించకపోవడంతో మరమ్మతులు కూడా చేపట్టడం లేదన్నారు. కుక్కల బెడద అధికమైందని, ప్రజలు బయట తిరగడానికి భయపడే పరిస్థితి నెలకొందని తెలిపారు. కౌన్సిలరు సోమరౌతు లలిత మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధికి రూ.3కోట్లు మంజూరు చేసినట్టు డిప్యూటీ పవన్‌కల్యాణ్ ప్రకటించడం తప్పితే వార్డుల్లో ఒక్క కొత్త పనీ జరగట్లేదన్నారు. పాత వాటిని రద్దు చేస్తూ పోతున్నారని, దీనివల్ల ప్రయోజనం ఏమిటని నిలదీశారు. పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలుపుతున్నా టెండర్లు ఎందుకు పిలవట్లేదని ప్రశ్నించారు. కౌన్సిలర్ తలిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆమోదించిన పనులన్నింటికీ నెలలో టెండర్లు పిలవాలని కోరారు. కౌన్సిలర్ చెల్లూరి లోవరాజు మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేక మురుగునీరు ఎక్కడిక్కడ నిలిచిపోతోందని తెలిపారు. చెత్త ట్రాక్టర్లకు మరమ్మతులు ఎందుకు నిర్వహించట్లేదని ప్రశ్నించారు. మరమ్మతుల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని కమిషనరు కనకారావు తెలిపారు. చిన్నమాంబ పార్కును ప్రజలకు ఆహ్లాదం కలిగించేలా అభివృద్ధి చేయాలని కౌన్సిలర్ రాయుడు శ్రీనుబాబు సూచించారు. ఏళ్లు గడుస్తున్నా టిడ్కో అపార్ట్‌మెంట్లను లబ్ధిదారులకు ఎందుకు అప్పగించట్లేదని కోళ్ల బంగారుబాబు ప్రశ్నించారు. వారు కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. డబ్బులు చెల్లించిన పేదలు బయట అద్దెల రూపేణా అపార్ట్‌మెంట్ వ్యయం కంటే అధికంగా చెల్లించారని చెప్పారు. కమిషనరు పిఠాపురం కంటే గొల్లప్రోలుపైనే శ్రద్ధ వహిస్తున్నారని బోను దేవ తెలిపారు.



ఉద్యోగ విరమణ చేసిన సిబ్బందిని సత్కరిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

అంకితభావంతోనే గుర్తింపు: ఎస్పీ

కాకినాడ క్రైం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో అంకితభావం, పారదర్శకత గుర్తింపునిస్తుందని ఎస్పీ జి.బిందుమాధవ్ పేర్కొన్నారు. వీఆర్‌లో వున్న స్పెషల్ బ్రాంచ్ సీఐ వి.వెంకటేశ్వరరావు, అన్నవరం ఏఎస్ఐ ఏవీవీ సత్యనారాయణ, ఏఆర్ ఎస్ఐ ఏవీవీఎస్ఎన్ వర్మ, కాకినాడ పోర్ట్ కానిస్టేబుల్ సీహెచ్‌వీవీఆర్ రాంబాబు సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. వారిని ఎస్పీ సోమవారం తన కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారికి ప్రభుత్వం నుంచి రావల్సిన ఉద్యోగ విరమణ ప్రయోజనాలను సకాలంలో అందిస్తామని చెప్పారు.

'ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫ్రీ సీట్లు ఇచ్చినా చేర్చుకోలేదు'

పిఠాపురం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): విద్యా హక్కు చట్టాన్ని కాలరాస్తూ తమకు ప్రభుత్వం ఉచిత సీట్లు కేటాయించినా చేర్చుకోవట్లేదని, ఇప్పటికే చేరిన విద్యార్థుల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు పిఠాపురంలోని పాడా కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరంలో ఉచిత సీట్లు పొందిన పిల్లల తల్లిదండ్రులతో పాటు గత ఏడాది సీట్లు కేటాయించి ఇప్పటికే ఆయా ప్రైవేటు విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనలో పాలుపంచుకున్నారు. తమ పిల్లలకు ఫ్రీ సీట్లు కేటాయించి దాదాపు 30 రోజులకు పైగా గడుస్తున్నా పిఠాపురం పట్టణం, తదితర ప్రాంతాల్లో ఇప్పటివరకు కొన్ని ప్రైవేటు విద్యా సంస్థలు చేర్చుకోకుండా వంకలు పెడుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికే ఉచిత సీట్లు పొందిన విద్యార్థుల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నారని, వారిని అందరు విద్యార్థులతో కాకుండా ప్రత్యేకంగా కూర్చోపెడుతున్నారని, సరైన సౌకర్యాలు కల్పించట్లేదన్నారు. పిల్లలకు పుస్తకాలు తీసుకునేందుకు పాఠశాలలకు వెళ్తే పూర్తి ఫీజు చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారన్నారు. లేకపోతే పాఠ్యపుస్తకాలు, యూనిఫారం ఇవ్వమని చెప్తున్నారన్నారు. తల్లికి వందనం డబ్బులు కాజేసేందుకే ప్రైవేటు విద్యా సంస్థలు కుట్ర పన్నాయని ఆరోపించారు. అనంతరం పాడా ప్రాజెక్టు డైరెక్టర్ చైత్రవర్షిణికి వినతిపత్రం అందజేశారు.



పాడా కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు



కాకినాడ రైల్వే ఎస్ఐగా సత్తిబాబు

కాకినాడ క్రైం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రైల్వే (జీఆర్పీ) ఎస్ఐగా వాసంశెట్టి సత్తిబాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. 2012 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన ఈయన 2020 వరకు యాంటీ నక్సల్స్ స్క్వాడ్‌లో పని చేశారు. 2020లో గన్నవరం ఎస్‌బీలో విధులు నిర్వర్తిస్తూ గన్నవరం పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. సాధారణ బదిలీల్లో భాగంగా కాకినాడ జీఆర్పీకి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న రవికుమార్ బదిలీపై విజయవాడ వెళ్లారు.

భావనారాయణస్వామి ఆలయ నూతన ఈవోగా సూర్యనారాయణ



కాకినాడ రూరల్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): సర్పవరం భావనారాయణస్వామి ఆలయ నూతన ఈవోగా టి.సూర్యనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఈవోగా పని చేసిన మాచిరాజు లక్ష్మీనారాయణ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేయడంతో ఆయన స్థానంలో తిమ్మాపురం గ్రూపు దేవాలయాల ఈవోగా పనిచేస్తున్న సూర్యనారాయణను నియమిస్తూ దేవదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. లక్ష్మీనారాయణ దంపతులను జనసేన నాయకులు పుల్ల శ్రీరాములు, మాజీ చైర్మన్ శ్రీను ఆధ్వర్యంలో సత్కరించారు.

'కాస్మోటిక్ చార్జీలను పునరుద్ధరించాలి'



గొల్లప్రోలు రూరల్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహాల్లో పేద విద్యార్థులకు అందించే కాస్మోటిక్ చార్జీలను గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని, వాటి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ చైర్మన్ పిల్లా చంద్రం తదితరులు సోమవారం ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరాన్ని కలిసి వినతిపత్రం అందజేశారు. వసతిగృహాల్లో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు దొండపాటి విజయసాగర్, దార్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

'గంజాయి, మద్యం, అశ్లీల నృత్యాలను నియంత్రించాలి'

పెద్దాపురం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): మరిడమ్మ జాతరలో గంజాయి, మద్యం, అశ్లీల నృత్యాలను నియంత్రించాలని సీపీఎం నాయకులు ఆర్డీవో కె.శ్రీరమణికి సోమవారం ఫిర్యాదు చేశారు. ఆదివారం రాత్రి సంబరంలో అశ్లీల నృత్యాలను నియంత్రించాల్సిన పోలీసులు పట్టించుకోలేదని, దీంతో తిలకించడానికి వచ్చిన ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని, మహిళలు సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీపీఎం నాయకులు నీలపాల సూరిబాబు, గడిగట్ల సత్తిబాబు, దారపురెడ్డి కృష్ణ, కూనిరెడ్డి అప్పన్న, సిరిపురపు బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశం

కాకినాడ సిటీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమ నిర్వహణపై మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో కాకినాడ సిటీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, క్లస్టర్, యూనిట్, బూత్, డివిజన్ కమిటీ సభ్యులు అందరూ హాజరు కావాలని టీడీపీ కాకినాడ నగర కమిటీ ఒక ప్రకటనలో కోరింది.

'సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి'

పిఠాపురం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా వచ్చే నెల 9న నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ, అనుబంధ కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. పట్టణంలోని నందూరి ప్రసాదరావు భవనంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పనికి సమాన వేతనం చెల్లించాలని, కార్మిక చట్టాలకు చేసిన సవరణలను ఉపసంహరించుకోవాలనే డిమాండ్లతో ఈ సమ్మె చేపడుతున్నామన్నారు. సమావేశంలో సీఐటీయూ, వివిధ సంఘాల నాయకులు దువ్వా శేషుబాబ్జీ, కుంచే చిన్నా, కరణం విశ్వనాథం, వీరబాబు, రామన్నరాజు, రాంబాబు, గోవిందు, సత్యనారాయణ, గోపాలకృష్ణ, గోవిందాచారి, సూరిబాబు పాల్గొన్నారు.

'తాగునీటి సమస్యను పరిష్కరించాలి'

తాళ్లరేవు, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో ప్రజల తాగునీటి కష్టాలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం నేత టేకుమూడి ఈశ్వరరావు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిప్యూటీ తహసీల్దారు సూరిబాబుకు సోమవారం వినతిపత్రం అందించారు. వాటర్ పైపులైన్ల మెయింటెనెన్స్ సక్రమంగా లేక, పైపులైనుకు మోటారు కనెక్షన్లు వేయడంతో ప్రజలకు తాగునీరు అందట్లేదన్నారు. నీటిని ఫిల్టరు చేయకపోగా బురద నీరు సరఫరా చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.

పీజీఆర్ఎస్‌కు 46 అర్జీలు

పిఠాపురం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాడా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి 46 అర్జీలను ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.చైత్రవర్షిణి స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. వాటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. తహసీల్దారు వీవీ గోపాలకృష్ణ, ఎంపీడీవో చిన్నారావు తదితరులు పాల్గొన్నారు. గొల్లప్రోలు మండలం దుర్గాడలో డ్రైనేజీ విషయంలో ఎస్సీ మాలలకు మానవహక్కుల ఉల్లంఘన జరిగిందని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఫోకస్ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ ప్రతినిధులు పీడీని కోరారు.

'అభివృద్ధి పనులు తక్షణం చేపట్టాలి'

పిఠాపురం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 1,30 వార్డుల్లో గల దళితవాడల్లో అభివృద్ధికిగాను మార్చిలో జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆమోదించిన అభివృద్ధి పనులను తక్షణం చేపట్టాలని ఆయా వార్డుల నాయకులు, ప్రజలు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మునిసిపల్ కమిషనరు నామ కనకారావుకు వినతిపత్రం అందజేశారు. అగ్రహారంలో నివాస ప్రాంతాల మధ్య ఉన్న కబేళాను హైకోర్టు ఆదేశాలతో మూసివేసి ఇప్పుడు మరలా తెరిచేందుకు ప్రయత్నించడం తగదన్నారు. కబేళాను పట్టణానికి దూరంగా తరలించాలని కోరారు.

నాటుసారా రవాణా, విక్రయాలపై నిఘా విస్తృతం

సామర్లకోట, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): కాకినాడ ఎక్సైజ్ డివిజన్ పరిధిలోని సామర్లకోట మండలం ఉండూరు, కాకినాడ రూరల్ మండలం సర్పవరం, తమ్మవరంలను నాటుసారా రహిత గ్రామాలుగా ఎంపిక చేసినందున సారా రవాణా, విక్రయాలపై నిఘా విస్తృతం చేస్తామని ఎక్సైజ్ సీఐ కె.రామ్మోహనరావు పేర్కొన్నారు. సోమవారం ఉండూరు పంచాయతీ కార్యాలయ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. నాటు సారా విక్రయాల జోలికి వెళ్లకుండా ఇతరత్రా జీవనోపాధులు కల్పిస్తున్నామని సీఐ చెప్పారు. నాటుసారా విక్రయాలపై టోల్‌ఫ్రీ నంబరు 14405కు ఫోను చేసి సమాచారం చెప్పి ఎక్సైజ్ పోలీసులకు సహకరించాలన్నారు. సదస్సులో ఎస్ఐ ఎంవీవీ కుమార్, పంచాయతీ కార్యదర్శి కొర్ల బుల్లియ్యకాపు, వీఆర్వో చంద్రబాబు పాల్గొన్నారు.

'ఆదిత్య'లో అవగాహన సదస్సు

గండేపల్లి, జూన్30(ఆంధ్రజ్యోతి): సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ, ఫార్మసీ విద్యార్థులకు ఫార్మకోవిజిలెన్స్‌పై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సతీష్‌కుమార్ తెలిపారు. ఫార్మకోవిజిలెన్స్ దృష్టికోణంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్యూనెక్సా సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లామిటెడ్, మైసూరులో డ్రగ్ సేఫ్టీ సైంటిస్ట్‌గా పనిచేస్తున్న పి.సురేష్ బాబు తదితరులు హాజరయ్యారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • రాజవొమ్మంగి • అడ్డతీగల • వై రామవరం • గంగవరం • దేవీపట్నం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

రోడ్డు బాగుచేయాలంటూ ధర్నా


రోడ్డుపై బురదలో వరి నాట్లు వేస్తున్న మహిళలు

రాజవొమ్మంగి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలోని ఏలేశ్వరం నుంచి ఏజెన్సీలోని రాజవొమ్మంగి, అడ్డతీగల, వై.రామవరానికి వెళ్లే ప్రధాన అధ్వానంగా ఉండడంతో రాష్ట్ర గిరిజన సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో స్థానికులు సోమవారం ధర్నా నిర్వహిచారు. దీనికి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి కొండ్ల సూరిబాబు, సీపీఎం (ఎల్) వినోద్ మిశ్రా, పార్టీ నాయకుడు సోముల కుశల పాల్గొన్నారు. ఈ మహిళలు రోడ్డుపై ఉన్న గోతుల్లో వరినాట్లు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో ప్రభుత్వాలు మారినప్పటికీ గిరిజన ప్రాంతాలు మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని వారంతా ఆరోపించారు. అనంతరం లోతా రామారావు మాట్లాడుతూ సంబంధిత అధికారులు వచ్చే వరకు ధర్నా కొనసాగిస్తామన్నారు. దీంతో దాదాపు రెండు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఈ విషయం తెలుసుకున్న అడ్డతీగల ఎస్ఐ వినోద్ ధర్నా స్థలానికి వచ్చి ప్రజలు, నాయకులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయితే ఎవరూ వినకపోవడంతో ప్రేక్షక పాత్ర వహించాల్సి వచ్చింది. తర్వాత అడ్డతీగల సీఐ నరసింహ మూర్తి సంఘటన స్థలానికి వచ్చి రామారావును సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడించారు. రెండురోజుల్లో పోలీసుల ఆధ్వర్యంలో అధికారులు, నాయకులతో సమావేశం నిర్వహిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.

ఐటీడీఏ గ్రీవెన్స్‌కు 97 అర్జీలు

రంపచోడవరం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఐటీడీఏ పీవో కట్టా సింహచలం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.అంబేద్కర్ పాల్గొన్నారు. దీనిలో భాగంగా ప్రజల నుంచి సుమారు 97 అర్జీలు స్వీకరించారు. పీవో మాట్లాడుతూ అర్జీలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సీసీ, మెటల్ రోడ్లు ఏర్పాటు చేసి, ప్రభుత్వ పాఠశాల భవనాలకు మరమ్మతులు చేపట్టాలని, అలాగే ఆర్అండ్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని కోరుతూ అర్జీలు అందాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, ఏడీఎంహెచ్‌వో జి.శిరీష, వైద్యాధికారిణి గోపిక, ఏపీడీలు బి.సత్యనారాయణ, డేగలయ్య, అధికారులు పాల్గొన్నారు.

నరసాపురం క్వారీపై నివేదిక అందించాలి

నరసాపురం మెటల్ క్వారీపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. క్వారీ నిర్వహణపై ఫిర్యాదులు అందాయని నివేదిక అనంతరం బాధ్యులపై చర్యలు చేపడతామని తెలిపారు.

రోడ్డు బాగు చేయాలని పీవోకు వినతి

వై.రామవరం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి):అల్లూరి జిల్లా వై.రామవరం మండలం కొయితగొంది నుంచి పులుసుమామిడి వరకు సుమారు 18 కిలోమీటర్ల వరకు ఉన్న రహదారి అధ్వానంగా ఉందని, వెంటనే తారు రోడ్డు వేయాలని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి వీకా నర్సన్న దొర ఆధ్వర్యంలో పలువురు సోమవారం రంపచోడవరం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో ఐటీడీఏ పీవోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో పీసా అధ్యక్షుడు బొగ్గుల రాజారెడ్డి, కెచ్చెల లింగారెడ్డి పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన వెంకటాయపాలెం గ్రామస్థులు

కూనవరం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవితో కలిసి వెంకటాయపాలెం గ్రామస్థులు పోలవరం ఆర్అండ్ఆర్ కమిషనర్‌ను సోమవారం కలిశారు. తమ గ్రామానికి 2022లో నోటిఫికేషన్ వచ్చిందని, ఇప్పటికే అనేక సర్వేలు నిర్వహించారని, కానీ అవార్డు ఎంక్వయిరీ నిర్వహించలేదన్నారు. దీనిపై విజయవాడలోని ఆర్అండ్ఆర్ కమిషనర్ రామసుందర్ రెడ్డికి వివరించారు. త్వరలోనే ఆ గ్రామంలో మిగతా సమావేశాలు కూడా నిర్వహించి, ఆర్ అండ్ ఆర్ పరిహారం వచ్చేవిధంగా కృషిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తమ సమస్య పరిష్కారానికి అండగా నిలిచిన ఎమ్మెల్యేకి వెంకృతజ్ఞతలు తెలిపారు. అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్, తదితరులు పాల్గొన్నారు..

సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

అడ్డతీగల, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): అడ్డతీగల శివారు గొంటువానిపాలెం నుంచి రమణయ్యపేట వరకు శిథిలమైన ప్రధాన రహదారి సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఎం ఆధ్వర్యంలో కార్యకర్తలు సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా రహదారిపై ప్రజలు, సీపీఎం నాయకులు, కార్యకర్తలు బైఠాయించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న అడ్డతీగల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పడంతో ఆందోళనను విరమింపజేశారు. కార్యక్రమం సీపీఎం నాయకుడు లోతా రామారావు ఆధ్వర్యంలో జరిగింది.

చేతివాటం చూపుతున్న
అధికారులపై చర్యలు తీసుకోవాలి

రంపచోడవరం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీలో అక్రమ కట్టడాలు కూల్చివేత ప్రక్రియలో చేతివాటం చూపుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలాన్ని కలసి వినతిపత్రం అందజేశారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు తీగల బాబురావు, మోడిది నూకరాజు, పీట ప్రసాద్, చోడి ఏడుకొండలదొర, కంగాల అబ్బాయి దొర, కడబాల శ్రీనుబాబు, చిలకల గుణేశ్వరరావు, వెన్నెల చిన్నారావు, మామిడి ఈశ్వర్‌రెడ్డి, కారు శివలింగబాబు, చంద్రరావు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 25 మందికి ఉద్యోగాలు

రంపచోడవరం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వైటీసీలో నిర్వహించిన జాబ్‌మేళాలో 25 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.రోహిణి తెలిపారు. మొత్తం 111 మంది అభ్యర్థులు హాజరుకాగా, వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు.

తల్లికి వందనం నివేదికను అందజేయాలి

వై.రామవరం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు పాఠశాలల్లో ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులకు, తల్లికి వందనం డబ్బులు జమకాని అర్హులైన విద్యార్థుల జాబితాలను త్వరితగతిన సమర్పించాలని రాష్ట్ర విద్యాశాఖ బృందం ఉపాధ్యాయులను ఆదేశించింది. సోమవారం ఎంఈవో తాతబ్బాయి దొర ఆధ్వర్యంలో ఈ బృందం సమీక్షా సమావేశం నిర్వహించింది. యూడైస్‌లో విద్యార్థులు ఎన్రోల్మెంట్, ఉపాధ్యాయుల ఫేసియల్ హాజరు, తదితర అంశాలపై చర్చించారు. జాబితాను సమర్పించనున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే దివ్య


హంసవరంలో అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే యనమల దివ్య

తుని రూరల్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్టు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యనమల దివ్య తెలిపారు. హంసవరం గ్రామంలో సోమవారం ఆమె ప్రజాదర్బార్ నిర్వహిం చారు. చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజలు ఎమ్మెల్యేకు అర్జీలు అందించారు. కొన్ని అర్జీలు అక్కడికక్కడే ఎమ్మెల్యే పరిష్కరించారు. మరికొన్నింటిని సంబంధిత శాఖలకు పంపించారు. కార్యక్రమంలో టీడీపీ తుని నియోజకవర్గ సీనియర్ నాయకుడు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, బొప్పన రాము, కాలిబోయిన గంగారావు, మండికి ఉదయభాస్కర్, మోడల్ స్కూల్ యాజమాన్య కమిటీ చైర్మన్ కృష్ణ తదితరులు ఉన్నారు.

పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేద్దాం

సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా పార్టీ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఈకార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే యనమల దివ్య తెలిపారు. తేటగుంట టీడీపీ క్యాంపు కార్యాలయంలో బూత్ ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, మండల కమిటీలతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పార్టీ విధి విధానాలు వివరిస్తూ ఏడాదిలో ప్రభుత్వ అమలుచేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, గత పాలన కూటమి ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని క్షేత్రస్థాయిలో ప్రతి కుటుంబానికి వివరించాలన్నారు. టీడీపీ మండలా ధ్యక్షులు చింతమనీడి నాగ సోమరాజు, యనమల రాజేష్, తమరాన రామకృష్ణ, సుర్ల లోవరాజు, తమరాన వరలక్ష్మి పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చేందుకే అన్నక్యాంటీన్

జగ్గంపేట,జూన్30(ఆంధ్రజ్యోతి): పేదల ఆకలి తీర్చడమే అన్నక్యాంటీన్ లక్ష్యమని టీడీపీ గోకవరం మండలం క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నబాబు అన్నారు. సోమవారం జగ్గంపేటలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నక్యాంటీన్‌లో ఆయన పేదలకు భోజనాలు వడ్డించారు. జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్‌కుమార్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండలాధ్యక్షుడు మారిశెట్టి భద్రం, ఆర్యవైశ్య సంఘ డైరెక్టర్ కొత్త కొండబాబు, నియోజకవర్గ సమన్వయ కమిటీసభ్యులు మం డిగ గంగాధర్, టీడీపీ గోకవరంమండలం మీడియా కోఆర్డినేటర్ కొంగరపు రాజు, దాపర్తి సీతారామయ్య, బోలగుండ రాజారెడ్డి పాల్గొన్నారు.

సినిమా థియేటర్‌లో లక్కీడ్రా

జగ్గంపేట, జూన్ 30(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్‌వీఎఫ్ నాగేశ్వర సినిమా థియేటర్‌లో కుబేర సినిమా చూసిన ప్రేక్షకులకు లక్కీడ్రా తీశారు. మొదటి విజేత ఈరల శ్రీనుకి రూ.10వేలు విలువైన గోల్డ్ ప్లేటెడ్‌గిఫ్ట్, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ప్రేక్షకులకు శ్రీవీరాంజనేయ ఫీలింస్ ఎండీలు కొత్త చినవీరభద్రరావు (శివ), బూర్లు సాయి బహుమతులు అందించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ బుదిరెడ్డి శ్రీనివాస్, థియేటర్‌మేనేజర్ శ్యామ్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రత్తిపాడు, జూన్ 30(ఆంధ్రజ్యోతి): విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ముల కన్నబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మదినే దొరబాబు, మాజీ సర్పంచ్ యాళ్ళ విశ్వేశ్వరరావు, బీజేపీ నాయకుడు సింగిలిదేవ్ సత్తిరాజులు, విద్యాకమిటీ చైర్మన్ మాదేరాజేంద్ర అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు విద్యామిత్ర కిట్లను కూటమి నాయకులు పంపిణీ చేశారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు వెలుగుల నాని, మాజీ ఎంపీటీసీ శెట్టిబత్తుల వీరబాబు, కూటమి నాయకులు ముత్యాల రాంబాబు, పోలిశెట్టి శ్రీనివాస్, మిర్తి లాజర్, మదినే స్వామి, నెల్లిపాక నాగబాబు, బుజ్జి, హెచ్ఎం జాన్‌ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఏలేశ్వరం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నగరపంచాయతీ చైర్‌పర్సన్ అలమండ సత్యవతి అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లను స్థానిక బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాలలో సోమవారం చైర్‌పర్సన్ సత్యవతి అందజేశారు. తల్లికివందనం పేరుతో కుటుంబంలో ఎంతమంది ఉంటే అంత మంది విద్యార్థులకు సాయం అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కౌన్సిలర్లు అలమండ చలమయ్య, మూది నారాయణస్వామి, బొదిరెడ్డి గోపి, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పసుపులేటి శ్రీను, గట్టెం వెంకటరమణ, బూర్లు సత్తిబాబు, రాతికింద కృష్ణారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రత్తిపాడు, జూన్30(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన అభివృద్ధిని పార్టీ శ్రేణులు, నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పిలుపునిచ్చారు. స్థానిక హైస్కూల్ సమీపంలో ఉన్న టీడీపీ కార్యాలయం వద్ద నియోజకవర్గ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని, నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. చేసిన ఈఅభివృద్ధిని శ్రేణులు ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గంలో ఐదేళ్ల పాటు పార్టీ కార్యకర్తల కష్టం మరవలేనిదని, కష్టపడిన వారికి సముచిత గుర్తింపు ఉంటుందని తెలిపారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు మెట్ల రమణబాబు మాట్లాడుతూ గ్రామస్థాయిలో 80శాతం కమిటీలు పూర్తయ్యాయని తెలిపారు. సమావేశంలో టీడీపీ నాయకులు పర్వత సురేష్, బద్ది రామారావు, అమరాది వెంకట్రావు, గొల్లపల్లి బుజ్జి, పైలా సాంబశివరావు, బొదిరెడ్డి గోపి, టీడీపీ నాయకులు కొమ్ముల కన్నబాబు, ఇళ్ళ అప్పారావు, దంటుముళ్ళ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

మహిళలకు చట్టప్రకారం కనీస వేతనం ఇవ్వాలి


మహిళల ర్యాలీ

ప్రత్తిపాడు, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ఫ్యాక్టరీల్లో పనిచేసే మహిళలకు చట్టప్రకారం కనీస వేతనం చెల్లించాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బుగతా బంగార్రాజు డిమాండ్ చేశారు. స్థానిక లిబరేషన్ పార్టీ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ మహిళలకు కనీస సదుపాయాలు కలగజేయాలన్నారు. అనంతరం రాజాల రత్నం అధ్యక్షురాలిగా, మాతా రాజామణి కార్యదర్శిగా 13 మంది సభ్యులతో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. లిబరేషన్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ కళామందిర్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమాల్లో ముర్ల మంగ, మానుకొండ లోవతల్లి, పల్నాటి నూకరత్నం, లోడా మణితల్లి, గొల్లపల్లి కామరాజు, మానుకొండ లచ్చబాబు పాల్గొన్నారు.

జాతీయ సదస్సుకు తుని మున్సిపల్ చైర్‌పర్సన్


భువన సుందరి

తుని రూరల్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి సదస్సుకు తుని మున్సిపల్ చైర్‌పర్సన్ నార్ల భువన సుందరి హాజరుకానున్నారు. జూలై 3,4 తేదీల్లో హర్యానాలోని గురుగ్రామ్‌లో జరిగే కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వం పలువురు మేయర్లు, మున్సిపల్ చైరపర్సన్లను ఎంపిక చేయగా అందులో తుని మున్సిపల్ చైర్‌పర్సన్ ఉన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర అనే అంశంపై రెండు రోజులు జాతీయ స్థాయి సమావేశాలు జరగనున్నట్టు తుని కమిషనర్ వెంకట్రావు వివరించారు.

జంగాలమెట్ట వద్ద ఆందోళన



శంఖవరం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): కత్తిపూడి గ్రామ శివారు జంగాల మెట్ట వద్ద కాలనీవాసులు ఆందోళన చేశారు. నల్ల మెటల్ తరలించే భారీ లారీ కుక్కపై ఎక్కించడంతో మృతిచెందింది. లారీని నిలిపి డ్రైవర్ ప్రశ్నించగా దురుసుగా సమాధానం చెప్పడంతో కాలనీ వాసులు రహదారిపై లారీలు నిలిపి వేసి మనుషులపైనా ఎక్కిస్తారా అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.

రాఘవపట్నంలో వైద్య బృందం పర్యటన

రౌతులపూడి, జూన్ 30(ఆంధ్రజ్యోతి): రాఘవపట్నంలో సోమవారం వైద్య బృందం పర్యటించింది. ప్రజలు జ్వరాలతో బాధపడుతుండటంతో గ్రామంలో ఇంటింటి సర్వే చేసి ఫస్ట్ ఎయిడ్ నిర్వహించారు. ప్రస్తుత సీజన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కాచి చల్లార్చిన నీరు తాగుతూ, ఇంటి శుభ్రతను పాటించాలన్నారు.

వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రౌతులపూడి, జూన్ 30(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరి అన్నారు. రౌతులపూడి, గంగవరం, దిగి శివాడ గ్రామాల్లో సోమవారం వారు పర్యటించారు. మాజీ సర్పంచ్ వాసిరెడ్డి దేవుళ్లు, ఆచంట సుందర రామయ్యను పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ నేతలు అంకంరెడ్డి సతీష్, పులి మధు, చింతకా యల సత్యనారాయణ, చేన్నాడ సత్తిబాబు, వాసిరెడ్డి బాస్కరబాబు, రమణ తదితరులు పాల్గొన్నారు

రోడ్డు నిర్మించాలని రాస్తారోకో


రమణయ్యపేట రోడ్డుపై నాట్లు నాటుతున్న దృశ్యం

ఏలేశ్వరం, జూన్30(ఆంధ్రజ్యోతి): జె.అన్నవరం రహదారి పునఃనిర్మించాలంటూ వామపక్షాల నాయకులు రాస్తారోకో నిర్వహించారు. సోమవారం రమణయ్యపేట మెయిన్ రోడ్డుపై గిరిజన సంఘం, సీపీఐ (ఎంఎల్) ఆదివాసీ సంఘం, సీపీఐ (ఎంఎల్) వినోద్ మిశ్రా పార్టీ నాయకులు, కార్య కర్తలు ధర్నా నిర్వహించారు. వర్షానికి పెద్ద పెద్ద గోతుల్లో నీరు నిల్వ ఉండడంతో ఆది వాసీ గిరిజన సంఘ సభ్యులు నాట్లు నాటి వినూత్నంగా నిరసన తెలిపారు. రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

5న జగ్గంపేటలో మెగా జాబ్ మేళా


జాబ్‌మేళా బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల తదితరులు

జగ్గంపేట, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): గోకవరం రోడ్డులోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్లో జాబ్‌మేళా బ్రోచర్‌ను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వికాస పీడీ లక్ష్మణరావు మాట్లాడుతూ శనివారం జగ్గంపేట గోకవరం రోడ్డులోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్, కాకినాడ వికాస సంయుక్త మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. జగ్గంపేట, గండేపల్లి, గోకవరం, కిర్లంపూడి మండలాల్లో నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సుమారు 33 కంపెనీల్లో 1350 మందికి ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. పదో తరగతి నుంచి పీజీ వరకు చదువుకున్న 45 ఏళ్లలోపు వారంతా అర్హులన్నారు. కార్యక్రమంలో ఎస్‌వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, మారిశెట్టి భద్రం, పోతుల మోహన్‌రావు, కందుల చిట్టిబాబు, శీలం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 5న మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ చెన్నారావు తెలిపారు. ఈ మేళాలో 33 ప్రముఖ కంపెనీల్లో 1200 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.


మాట్లాడుతున్న జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ రేణుక

ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలో
9 సారా రహిత గ్రామాలు
జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ రేణుక

ప్రత్తిపాడు, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ప్రత్తిపాడు, కిర్లంపూడి, శంఖవరం, ఏలేశ్వరం మండలాల పరిధిలో 9 గ్రామాలు సారా రహిత గ్రామాలుగా ఎక్సైజ్ అధికారులు ప్రకటించారు. మండలంలోని గజ్జెనపూడి, పెద శంకర్లపూడి గ్రామాల్లో సోమవారం నిర్వహించిన నవోదయ-2 సమావేశాల్లో జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ రేణుక, సూపరింటెండెంట్ కృష్ణకుమారి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ జియామౌనిక, స్థానిక ఎక్సైజ్ సీఐ శివప్రసాద్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రత్తిపాడు మండలంలో గజ్జెనపూడి, శంఖవరం మండలంలోని చిన జగ్గంపేట, కొత్తంగి, కొత్తూరు, ఏలేశ్వరం మండలంలో పేరవరం, రమణయ్యపేట, కిర్లంపూడి మండలంలో వీరవరం, వేలంక, బూరుగుపూడి గ్రామాలను సారా రహిత గ్రామాలుగా చేసేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఆయా గ్రామాల్లో సారాకు సంబంధించి సమాచారం ఉంటే టోల్‌ఫ్రీ నెంబరు 14405కు ఫోన్ చేయాలని తెలిపారు.

బీజేపీ నాయకుల హర్షం

ప్రత్తిపాడు, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా టీవీఎన్ మాధవ్ ఎన్నిక కావడంతో నియోజకవర్గ నాయకులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు, నియోజకవర్గ క న్వీనర్ సింగిలిదేవ్ సత్తిరాజు మాట్లాడారు. బీజేపీ నాయకులు ఊటా వీరబాబునానిపల్లి శ్రీనివాస్, రామకుర్తి సూర్యనారాయణ, పి.నాగేశ్వరరావు, జిల్లా బీజేపీ నాయకులు కర్రి ధర్మరాజు, కె.వీరస్వామి హర్షం వ్యక్తం చేశారు.


రికార్డులు పరిశీలిస్తున్న మానిటరింగ్ ఆఫీసర్ జగన్మోహన్

హైస్కూల్ పరిశీలన

కిర్లంపూడి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తామరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్‌ను సోమవారం సమగ్రశిక్ష అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వి.జగన్మోహన్ సందర్శించారు. పాఠశాలలో అకడమిక్ కార్యక్రమాలను పరిశీలించారు. ఇంగ్లీషు, తెలుగులో వక్తృత్వ పోటీలను తిలకించారు. హెచ్ఎం ఎల్.కృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఉపాధ్యాయులు బావిశెట్టి లక్ష్మీనారాయణ, తిరగటి విజయరత్నం, డి.చంద్రశేఖర్, వై.ఏసుబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ఎల్లప్పుడూ గుర్తింపు



తొండంగి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ఉత్తమ సేవలకు గుర్తింపు ఉంటుందని వక్తలన్నారు. సోమవారం తొండంగి తహశీల్దార్ మురార్జీ ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో తుని తహశీల్దార్ ప్రసాద్, ఆర్ఐ రాజారావు, టీడీపీ తొండంగి మండలాధ్యక్షుడు చొక్కా అప్పారావు, కాశీ, వీఆర్వోలు విజయ్, గిరి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

జగ్గంపేట, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పని సీఐ వైఆర్‌కె శ్రీనివాస్‌రావు హెచ్చరించారు. రాజపూడి హైస్కూల్‌లో సోమవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. మత్తు పదార్థాల జోలికి పోవద్దన్నారు. సమాచారం ఉంటే 100, 112, 9440796569, 9440796529కు తెలపాలన్నారు. హెచ్ఎం కె.సుబ్బారావు, టీచర్ల ఎంకే మొహిద్దీన్, శ్రావణి, చంద్రశేఖర్, నానిబాబు ఉన్నారు.

ప్రజలకు సురక్షిత నీరందించడమే లక్ష్యం
ఎమ్మెల్యే యనమల దివ్య


రక్షిత మంచినీటి ట్యాంకు ప్రారంభిస్తున్న యనమల దివ్య

తొండంగి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు సురక్షిత తాగునీరందించడమే ప్రభుత్వ లక్ష్యమని తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. సోమవారం ఆమె గోపాలపట్నం గ్రామంలో నిర్మించిన రక్షిత మంచినీటి ట్యాంకును ఆమె ప్రారంభించారు. ప్రజలు రోగాల బారిన పడకుండా సురక్షిత జలాలను అందించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఇప్పటికే కోట్లాది రూపాయలు వ్యయం చేశామని, మరింత అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చొక్కా అప్పారావు, ఎడ్ల సూరిబాబు తదితర నేతలు పాల్గొన్నారు

క్వారీ లారీలు, రహదారుల దుస్థితిపై వినతులు

ప్రత్తిపాడు, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలో నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడులతో ప్రయాణిస్తున్న టిప్పర్ లారీల వ్యవహారం, గజ్జెనపూడిలో రహదారుల దుస్థితిపై సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలువురు ఫిర్యాదు చేశారు. ప్రత్తిపాడు గ్రామంతో పాటు మండలంలో క్వారీ లారీలు, ఇసుక, మట్టి, కంకర పరిమితికి మించిన లోడుతోపాటు వేగంగా వెళుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. దీని వల్ల పాఠశాలకు వెళ్లే పిల్లలు, వృద్ధులు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని పీసీసీ సభ్యుడు ధర్నాలకోట శ్రీను ఆధ్వర్యంలో తహశీల్దార్ ఎం.సూర్యప్రభకు వినతిపత్రం అందజేశారు. గజ్జెనపూడిలో ప్రధాన రహదారి అధ్వానంగా మార్చిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామస్తులు కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.


ప్రత్తిపాడు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీసీసీ సభ్యుడు శ్రీను

ఏబీ స్విచ్‌కు తాళంతో రైతుల ఆందోళన

రౌతులపూడి, జూన్ 30(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా రౌతులపూడి గ్రామశివారు గిడజాం ఫీడర్‌లో వ్యవసాయ బోరులకు తాగునీరు అందకుండా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గల ఏబి స్విచ్‌కు తాళం వేశారు. దీంతో పది రోజులుగా వ్యవసాయ బోర్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పశువులకు తాగునీరు లేకపోవడంతో దూర ప్రాంతంలోని ఏటిగట్ల నుంచి తీసుకొస్తున్నామని ఆవేదన చేస్తున్నారు. సోమవారం ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఆందోళన చేశారు. తాళం తీయించి వ్యవసాయ బోర్లకు విద్యుత్ సరఫరా ఇవ్వాలని డిమాండ్ చేశారు.


ఏబీ స్విచ్‌కు వేసిన తాళాన్ని చూపుతున్న రైతులు

గల్లా రాము పుట్టినరోజు

జగ్గంపేట, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి గల్లా రామచంద్రరావు (రాము) పుట్టిన రోజు వేడుకలు ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో జరిగాయి. ఎమ్మెల్యే నెహ్రూ, మణి దంపతులు హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించారు. గోకవరం సొసైటీ చైర్మన్ ఘాజిం గం సత్తిబాబు, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్, నాగం వెంకటపతి, దాసరి సీతారామ కృష్ణ, గెడ్డం బాబు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ప్రత్తిపాడు, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ధర్మవరంలో అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, నర్సాపురం పార్లమెంటరీ నియోజకవర్గ వైసీపీ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు ఆర్థికసాయం అందించారు. స్థానిక మట్లా లచ్చయ్య కుటుంబానికి చెందిన వెంకటలక్ష్మి,కృష్ణ దంపతులు అనారోగ్య కారణాలతో ఇబ్బం దులు పడుతుండటం పట్ల ఆయన బాదిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు.